
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

3rd ANNIVERSARY CELEBRATIONS


రేపే మెగా డీఎస్సీ విడుదల..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 06 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 279/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## కుప్పంలో వైకాపాకు షాక్..!!

### తెదేపాలో చేరిన కీలక నేత

**ఆ పార్టీకి కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్ రాజీనామా**

**అమరావతిలో సీఎం చంద్రబాబు సమక్షంలో డాక్టర్ సుధీర్ తెదేపాలో చేరారు**

**కుప్పం :** చిత్తూరు జిల్లా కుప్పంలో వైకాపాకు షాక్ తగిలింది. ఆ పార్టీకి కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్ రాజీనామా చేశారు. వైకాపాతో పాటు మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. ఛైర్మన్ పదవికి సంబంధించిన రాజీనామా లేఖను మున్సిపల్ కమిషనర్‌కు

2


### మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు

## హైకోర్టులో ఎదురుదెబ్బ

**వైకాపా నేత, మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది**

**అమరావతి:** వైకాపా నేత, మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఐదేళ్ల క్రితం జరిగిన ఆంధ్రజ్యోతి విలేకరి హత్య కేసులో తుని రూరల్ పోలీసులు రాజాపై కేసు నమోదు





### చంద్రబాబు అధ్యక్షతన

## 6న ఏపీ కేబినెట్ సమావేశం..

**కీలక అంశాలపై చర్చ**

**అమరావతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం ఉదయం 11 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 1982 బిల్లు ప్రతిపాదనపై మంత్రి వర్గం చర్చించనుంది. భూసేకరణ చట్టంలోని కొన్ని నిబంధనల కారణంగా భూ ఆక్రమణల్లో కేసుల నమోదుకు ఇబ్బందులు వస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వైకాపా ప్రభుత్వ హయాంలో లక్షల ఎకరాలు అన్యాక్రాంతం అయినట్టు కూటమి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి అందుతున్న ఫిర్యాదుల్లో 80 శాతం భూ ఆక్రమణలపైనే ఉన్నాయి. ప్రస్తుత చట్టంతో అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు ఇబ్బందులు ఉన్నాయని.. దీని స్థానంలో కొత్త చట్టం తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే భూసేకరణ చట్టం 1982ను రద్దు చేయాలని

..2వ పేజీలో

### ఎవరైనా ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే..

# ఊరుకునేది లేదు..!!

**వైకాపా నేతలు ఇంకా అధికారంలో ఉన్నామనుకుంటున్నారు**

పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరం, చెన్నాయపాలెంలోని సరస్వతి పవర్ భూములను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు.

- సరస్వతీ పవర్ ప్లాంట్ కోసం గత సీఎం సొంతంగా భూములు తీసుకున్నారు
- 2009లో వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు 30 ఏళ్లు లీజుకు తీసుకోగా..
- జగన్ సీఎం అయిన తర్వాత లీజును మరో 50 ఏళ్లు పొడిగించుకున్నారు
- గతంలో నాటు బాంబులు వేసి భయపెట్టారు
- ఇష్టం లేకున్నా భూములు అమ్మాల్సిన పరిస్థితి తీసుకొచ్చారు
- కోడెల శివప్రసాద్‌ని వేధించి చంపేశారు
- ఉద్యోగాలు ఇస్తాం.. భూములు అమ్మేయండని బలవంతంగా తీసుకున్నారు
- ముడి సరకు కోసం 1100 ఎకరాలు తీసుకున్నారు...
- 400 ఎకరాల అటవీ భూములను రెవెన్యూ భూములుగా మార్చేసి
- లాక్కున్నారని స్థానికులు చెబుతున్నారు..దీనిపై సమగ్ర విచారణ జరుపుతాం
- ఎలాంటి అవకతవకలు జరిగాయనే దానిపై విచారణ చేయాలని కలెక్టర్‌ను ఆదేశిస్తున్నా..
- పెట్టిన ప్రాజెక్టు అసలు ఎందుకు ముందుకెళ్లలేదో తేల్చాలి..
- పెట్టిన ప్రాజెక్టు అసలు ఎందుకు ముందుకెళ్లలేదో తేల్చాలి..
- భూములిచ్చిన రైతులకు అండగా ఉంటామని భరోసా ఇస్తున్నాం..: డిప్యూటీ సీఎం పవన్

2



**మాచవరం:** ప్రజల ఆస్తులు లాక్కొని.. తమ సొంత ఆస్తిలా భావించి జగన్ కుటుంబ సభ్యులు కొట్లాడుకుంటున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. వైకాపా నాయకులు ఇంకా అధికారంలో ఉన్నామని భావిస్తున్నారని, ఎవరైనా ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరం, చెన్నాయపాలెంలోని సరస్వతి పవర్ భూములను పవన్ పరిశీలించారు. ఆయన వెంట ఎమ్మెల్యే యరపతినేని, కలెక్టర్, అటవీ, రెవెన్యూ అధికారులు ఉన్నారు. భూములకు సంబంధించిన వివరాలను అధికారులు పవన్‌కు వివరించారు. భూములను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. "సరస్వతీ పవర్ ప్లాంట్ కోసం గత ముఖ్యమంత్రి, వైకాపా అధినేత సొంతంగా భూములు తీసుకున్నారు. 2009లో వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు 30 ఏళ్లు లీజుకు తీసుకోగా.. జగన్ సీఎం అయిన తర్వాత లీజును మరో 50 ఏళ్లు పొడిగించుకున్నారు. కానీ, ఆ రోజు నుంచి ఇవాళ్టి వరకు ప్రాజెక్టు కార్యరూపం దాల్చలేదు" "గతంలో నాటు బాంబులు వేసి భయపెట్టారు. ఇష్టం లేకున్నా భూములు అమ్మాల్సిన పరిస్థితి

### పార్టీ ఆఫీస్‌పై దాడి కేసును అప్పటి పోలీసులు...

# నీరుగార్చారు..!!

**గత ఐదేళ్లలో కొన్ని తప్పులు జరిగాయి**

- అప్పట్లో జరిగిన తప్పులు సరిదిద్దడంపై దృష్టిపెట్టాం
- మానవ హక్కులు, మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నాం
- ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండేలా పోలీసు వ్యవస్థలో చర్యలు చేపట్టాం
- దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణే మా విధానం. మేము రాజ్యాంగానికి కట్టుబడి ఉంటాం
- ఐజీ సంజయ్‌పై వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేయిస్తోంది
- గత ప్రభుత్వ హయాంలో పోలీసులు కూడా సరిగా విధులు నిర్వహించలేదు
- ఓ పార్టీ కార్యాలయంపై దాడి జరిగినా బాధ్యతగా వ్యవహరించలేదు
- భావప్రకటనా స్వేచ్ఛ వల్ల దాడి జరిగిందని అప్పటి పోలీసులు కేసును నీరుగార్చారు
- తప్పు జరిగితే 30 ఏళ్ల తర్వాతైనా చర్యలు తీసుకోవచ్చు
- కేరళలో తప్పు జరిగిన 20 ఏళ్ల తర్వాత ఓ ఐపీఎస్‌కు శిక్ష విధించారు
- న్యాయం చేసేందుకే చట్టాలు, కోర్టులు ఉన్నాయి : ఏపీ డీజీపీ



**అనంతపురం:** గత ఐదేళ్లలో కొన్ని తప్పులు జరిగాయని.. ఒప్పుకొంటున్నామని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు అన్నారు. అప్పట్లో జరిగిన తప్పులు సరిదిద్దడంపై దృష్టిపెట్టామని చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై స్పందించారు. అనంతపురంలో డీజీపీ మీడియాతో మాట్లాడారు. "మానవ హక్కులు, మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండేలా పోలీసు వ్యవస్థలో చర్యలు చేపట్టాం. దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణే మా విధానం. మేము రాజ్యాంగానికి కట్టుబడి ఉంటాం. రాజకీయ ఒత్తిళ్లతో పని చేయం. ఐజీ సంజయ్‌పై వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేయిస్తోంది. ఆయనపై విచారణ నివేదిక జీఏడీకి వెళ్లాక మాకు వస్తుంది. గత ప్రభుత్వ హయాంలో పోలీసులు కూడా సరిగా విధులు నిర్వహించలేదు. ఓ పార్టీ కార్యాలయంపై దాడి జరిగినా బాధ్యతగా వ్యవహరించలేదు. భావప్రకటనా స్వేచ్ఛ వల్ల దాడి జరిగిందని అప్పటి పోలీసులు కేసును నీరుగార్చారు. ఆ కేసులో ఒక్కరిని కూడా అరెస్ట్ చేయలేదు. తప్పు జరిగితే 30 ఏళ్ల తర్వాతైనా చర్యలు తీసుకోవచ్చు. కేరళలో తప్పు జరిగిన 20 ఏళ్ల తర్వాత ఓ ఐపీఎస్‌కు శిక్ష విధించారు. న్యాయం చేసేందుకే చట్టాలు, కోర్టులు ఉన్నాయి"అని డీజీపీ అన్నారు.

### శాంతిభద్రతల విషయంలో...

## రాజీ పడే ప్రసక్తే లేదు

**వైకాపా సైకోలు భయపెడుతుంటే.. జగన్ సూక్తులు చెబుతారా?**

**ప్రజలను భయపెడుతుంటే.. జగన్ సూక్తులు చెప్పడం హాస్యాస్పదం**

- పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన డీఎస్పీల పాసింగ్ ఔట్ పరేడ్‌కు ముఖ్య అతిథిగా అనిత
- పోలీసుల సంక్షేమంతోపాటు వారికి మౌలిక సదుపాయాల కల్పన దిశగా ప్రభుత్వం కృషి
- శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులను సమాయత్తం చేయాల్సిన బాధ్యత తనపై ఉంది
- గత ప్రభుత్వ హయాంలో జగన్ ఇంటి భద్రత కోసం రూ.12 కోట్లు ఖర్చు చేశారు
- వైకాపా ఐదేళ్ల పాలనలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు
- రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులకు వైకాపా దుష్టపాలన పాపాలే కారణం..పోలీసు వ్యవస్థను పటిష్ఠం చేస్తాం..
- పోలీసులకు మౌలిక సదుపాయాలను కల్పించి, పోలీసు వ్యవస్థను బలోపేతం చేస్తాం..: అనిత



**అనంతపురం :** వైకాపా హయాంలో జరిగిన అరాచకాలను సరిదిద్దడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు హోం మంత్రి అనిత తెలిపారు. వైకాపా సైకో బ్యాచ్ అసత్యాలను ప్రచారం చేస్తూ.. ప్రజలను భయపెడుతుంటే.. జగన్ సూక్తులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. అనంతపురం పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన డీఎస్పీల పాసింగ్ ఔట్ పరేడ్‌కు అనిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పోలీసుల సంక్షేమంతోపాటు వారికి మౌలిక సదుపాయాల కల్పన దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులను సమాయత్తం చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ఏమీ జరగకపోయినా.. ఏదేదో జరిగిపోయిందని దుష్ప్రచారం చేస్తూ ప్రజలను వైకాపా సైకోలు భయభ్రాంతులకు

..2వ పేజీలో

# ఎవరైనా ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు

**(మొదటిపేజి తరువాయి)** తీసుకొచ్చారు. కోడెల శివప్రసాద్‌ని వేధించి చంపేశారు. ఫర్నీచర్‌పై శివప్రసాద్‌రావును వేధించిన వ్యక్తి.. ప్లాంట్ పేరుతో భూములు లాక్కొన్నారు. ఉద్యోగాలు ఇస్తాం.. భూములు అమ్మేయండని బలవంతంగా తీసుకున్నారు. మరోచోట 350 ఎకరాలను తీసుకున్నారు. ముడి సరకు కోసం 1100 ఎకరాలు తీసుకున్నారు. ఇక్కడి ప్రజల భూమిని తీసుకొని.. వారినే ఇబ్బందులకు గురి చేశారు" "400 ఎకరాల అటవీ భూములను రెవెన్యూ భూములుగా మార్చేసి లాక్కున్నారని స్థానికులు



చెబుతున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరుపుతాం. సరస్వతి పవర్ కింద ఎంత భూమి ఉంది. ఇందులో ఎలాంటి అవకతవకలు జరిగాయనే దానిపై విచారణ చేయాలని కలెక్టర్‌ను ఆదేశిస్తున్నా. పెట్టిన ప్రాజెక్టు అసలు ఎందుకు ముందుకెళ్లలేదో తేల్చాలి. కొండలు, చెరువులు.. ఇలా సహజ వనరులు ఉన్న మరో 24 ఎకరాలు ఆక్రమించుకున్నారు. భూములిచ్చిన రైతులకు అండగా ఉంటామని భరోసా ఇస్తున్నాం" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## కుప్పంలో వైకాపాకు షాక్..!!

**(మొదటిపేజి తరువాయి)** పంపారు. అనంతరం అమరావతిలో సీఎం చంద్రబాబు సమక్షంలో డాక్టర్ సుధీర్ తెదేపాలో చేరారు. ఆయనకు సీఎం పసుపు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చిత్తూరు జిల్లాలోని రామకుప్పం మండలం వైకాపా నుంచి ఏడుగురు ఎంపీటీసీలు కూడా చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరారు.

## శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు

**(మొదటిపేజి తరువాయి)** గురి చేస్తున్నారని విమర్శించారు. "గత ప్రభుత్వ హయాంలో జగన్ ఇంటి భద్రత కోసం రూ.12 కోట్లు ఖర్చు చేశారు. వైకాపా ఐదేళ్ల పాలనలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులకు వైకాపా దుష్టపాలన పాపాలే కారణం. శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. పోలీసు వ్యవస్థను పటిష్ఠం చేస్తాం. పోలీసులకు మౌలిక సదుపాయాలను కల్పించి, సాంకేతికంగా పోలీసు వ్యవస్థను బలోపేతం చేస్తాం" అని అనిత స్పష్టం చేశారు.

## చంద్రబాబు అధ్యక్షతన 6న ఏపీ కేబినెట్ సమావేశం..

**(మొదటిపేజి తరువాయి)** ప్రభుత్వం నిర్ణయించింది. కొత్తగా ల్యాండ్ గ్రాబింగ్ ప్రోహిబిషన్ బిల్లు 2024ను తీసుకువచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై మంత్రివర్గంలో చర్చించి ఆమోదం తెలిపే అవకాశం ఉంది. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించే అంశం కేబినెట్ భేటీలో చర్చకు రానుంది. వైకాపా హయాంలోని నామినేటెడ్ పదవుల కేటాయింపు చట్టం 2019ని రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి అనుబంధంగా ఇచ్చిన జీవో 77ను రద్దు చేస్తూ మంత్రివర్గంలో నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. 2017లో చేసిన స్మార్ట్ పల్స్ సర్వే నివేదికను నామినేటెడ్ పోస్టుల నియామకానికి ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. కొత్త క్రీడా విధానం, డ్రోన్, సెమీకండక్టర్, డేటా సెంటర్ పాలసీల రూపకల్పనపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంపు, ఒలింపిక్స్ క్రీడల్లో బంగారు పతకం సాధించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాన్ని రూ.7 కోట్లకు పెంపు అంశాలపై కేబినెట్‌లో చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు హైకోర్టులో ఎదురుదెబ్బ

**(మొదటిపేజి తరువాయి)** చేశారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించగా చుక్కెదురైంది. తుని నియోజకవర్గం తొండంగి మండల ఆంధ్రజ్యోతి విలేకరిగా పనిచేస్తున్న కాతా



సత్యనారాయణ (47).. 2019 అక్టోబరు 15న రాత్రి 7 గంటల సమయంలో ద్విచక్రవాహనంపై ఎస్.అన్నవరంలోని ఇంటికి వెళ్తున్నారు. అక్కడి లక్ష్మీదేవి చెరువుగట్టుపై కొందరు అడ్డగించి కత్తులతో నరికి చంపారు. హత్యకు దాడిశెట్టి రాజా సూత్రధారి అనేది మృతుని కుటుంబీకుల ఆరోపణ. వారి ఫిర్యాదుతో తుని రూరల్ పోలీసులు కేసు నమోదుచేశారు. దాడిశెట్టి సహా ఆరుగురిని నిందితులుగా చేర్చారు. రాజా మంత్రి అయ్యాక దర్యాప్తు ముందుకు సాగలేదు. 2023లో ఛార్జిషీటులో ఆయన పేరు తప్పించారు. నిందితులను శిక్షించాలంటూ సత్యనారాయణ సోదరుడు, న్యాయవాది కాతా గోపాలకృష్ణ పోరాడారు. రాజాపై చర్యలు తీసుకోవాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎన్‌హెచ్‌ఆర్‌సీతో పాటు.. హైకోర్టును ఆశ్రయించారు. తుని నియోజకవర్గంలోకి యువగళం పాదయాత్ర వచ్చినప్పుడు నారా లోకేశ్‌ను కలిసి న్యాయం చేయాలని విన్నవించారు. కూటమి ప్రభుత్వం రాగానే న్యాయం చేస్తామని లోకేశ్ అప్పట్లో భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో దాడిశెట్టి రాజాపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## కులగణనపై అభిప్రాయాలు..

### ప్రజా సంఘాలు, బీసీ నేతలతో రాహుల్ గాంధీ భేటీ..

**రాహుల్‌గాంధీ హైదరాబాద్‌లో హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. ప్రత్యేక విమానంలో బేగంపేట చేరుకోనున్న రాహుల్ గాంధీ.. బోయిన్‌పల్లికి వెళ్లనున్నారు. అనంతరం ఐడియాలజీ సెంటర్‌లో కులగణనపై రాహుల్ గాంధీ అభిప్రాయాలు తీసుకుంటారు. ప్రజా సంఘాలు, బీసీ నేతలతో రాహుల్ ప్రత్యేకంగా మాట్లాడనున్నారు.**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. సాయంత్రం 4:45కు ప్రత్యేక విమానంలో మహారాష్ట్ర నుంచి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు రాహుల్‌గాంధీ. అక్కడి నుంచి బోయిన్‌పల్లిలోని ఐడియాలజీ సెంటర్‌లో జరగనున్న సమావేశంలో పాల్గొంటారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన కార్యక్రమంపై ప్రజాసంఘాలు, బీసీ సంఘాల నేతలతో సంప్రదింపులు జరపడంతో పాటు వారి సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. కులగణన ప్రాధాన్యతను రాహుల్‌గాంధీ వివరిస్తారు.

## రాహుల్ ఇక్కడకు వచ్చేయండి..

### బిర్యానీ తింటూ మాట్లాడుకుందాం..

**రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తున్నారు.. ఇందులో భాగంగా హైదరాబాద్ మియాపూర్ లో జరిగే సమావేశంలో పాల్గొంటారు. ఈ క్రమంలో ఆయనకు విద్యార్థులు బావర్చీ హోటల్ కు రావాలంటూ ఆహ్వానం పంపారు.. బీర్యానీ తింటూ మాట్లాడుకుందాం అంటూ.. ఆయన కోసం ఓ సీటును కూడా ఏర్పాటు చేశారు..**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా హైదరాబాదులో కొన్ని గంటలు ఆయన గడపనున్నారు.




మియాపూర్ లో జరిగే సమావేశంలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో బావర్చీ హోటల్ వద్దకు రండి.. బిర్యానీ తిందామంటూ కొంతమంది విద్యార్థులు.. రాహుల్ గాంధీను ఆహ్వాని స్తున్నారు. బావర్చీ బిర్యానీ ఎంత ఫేమస్ అందరికీ తెలుసు.. మరోవైపు రాహుల్ గాంధీ కూడా హైదరాబాద్ బిర్యానీ అంటే చాలా ఇష్టం. ఎన్నోసార్లు హైదరాబాద్ పర్యటనల్లో ఆయన పారడైజ్ బిర్యానీ తిన్నారు. కానీ ఇప్పుడు ఈ విద్యార్థులు పిలుస్తున్న ఆహ్వానం వేరేది.. గత ఏడాది ఇదే సమయంలో ఎన్నికలకు ముందు హైదరాబాద్ వచ్చిన రాహుల్ గాంధీ అశోక్ నగర్ లో ఉన్న నిరుద్యోగులను కలుసుకున్నారు. అక్కడ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఆయనే చాయ్ తాగించారు. విద్యార్థులతో అశోక్ నగర్ లో భేటీ అయిన రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే.. అదే అశోక్ నగర్ కి ఆనుకుని ఉన్న బావర్చీ బిర్యానీ హోటల్ లో బిర్యానీ తింటూ ఉద్యోగాల సంగతి మాట్లాడుకుందాం.. అంటూ ఇప్పుడు అక్కడి స్టూడెంట్ సెటైర్లు వేస్తున్నారు. అంతేకాదు బావర్చీ దగ్గర వెయిట్ చేస్తున్నామంటూ ఒక కుర్చీకి రాహుల్ గాంధీ ఫోటోను తగిలించి.. ఆ దృశ్యాలను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. సాయంత్రం రాహుల్ గాంధీ రాక సందర్భంగా చాలామంది విద్యార్థులు బావర్చీ దగ్గర వెయిట్ చేస్తామంటున్నారు.

## బీరుకు రూ.20-లిక్కర్‌కు రూ.70 వరకు.. మందు బాబులకు బ్యాడ్ న్యూస్ ??

త్వరలో బీరుకు 20 రూపాయలు, లిక్కర్‌కు 20 నుంచి 70 రూపాయల వరకు పెంచే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మద్యం ధరలు పెంచడం ద్వారా ప్రతినెలా వెయ్యి కోట్ల రూపాయల వరకు అదనంగా ఆదాయం సమకూరే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అయితే ప్రభుత్వం ఆశించిన స్థాయిలో ఎక్సైజ్ శాఖలో ఆదాయం రావడం లేదు. దీంతో ఇటీవల వాణిజ్య పన్నులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీతో సమీక్ష చేసిన సీఎం రేవంత్ రెడ్డి రాబడులను పెంచుకునేందుకు కఠినంగా ముందుకు వెళ్లాలని ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఇందులో భాగంగానే గుడుంబా, అక్రమ మద్యం నిరోధానికి కఠిన చర్యలు చేపట్టారు. కాగా, రాష్ట్రంలో మద్యం ధరలు అధికంగా ఉన్నట్లు విమర్శలు రావడంతో గత ప్రభుత్వం 2023 మే నెలలో బీరుపై 10 రూపాయలు, లిక్కర్‌పై 20 రూపాయలు తగ్గించింది. అయితే ఆదాయం పెంచాలని ప్రస్తుతం ప్రభుత్వం చెబుతుండటంతో గతంలో తగ్గించిన ధరలతో పాటు మరికొంత అదనంగా చేర్చి ధరలు పెంచాలని అధికారులు యోచిస్తున్నారు. దీంతో మద్యం ధరలను వీలైనంత త్వరగా సవరించాలని ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా నాగుల చవితి వేడుకలు..

### పుట్టల వద్ద బారులు తీరిన భక్తులు

**దేశంలో ఉన్న పలు దేవాలయల్లో మెలికలతో ఉన్న నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. ఈ నాగుల చవితి రోజున నాగేంద్రుని శివ భావంతో పూజిస్తే సంతానం కలుగుతుందని.. సర్వరోగాలు పోయి సుఖ సంతోషాలతో జీవిస్తారని భారతీయుల నమ్మకం. ఈ నేపథ్యంలో ఈ రోజు నాగుల చవితి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పుట్టలో పాలు పోయటానికి ఉదయం నుండి బారులు తీరారు.**

కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగగా జరుపుకుంటారు. నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోసి పూజలను చేస్తారు. తెలుగు రాష్ట్రాల్లో నాగుల చవితి



వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ప్రకృతి మానవ మనుగడకు జీవనాధారమైనది. కనుక చెట్టును, పుట్టను, రాయిని, నదులను, పశు పక్ష్యాదుల సహా సమస్త ప్రాణికోటిని దైవస్వరూపంగా భావించి పూజిస్తారు. అందులో భాగంగానే నాగుపామును నాగరాజుగా, నాగదేవతగా పూజిస్తారు. నాగుల చవితికి పుట్టకు నూలు చుట్టి పూజ లు చేస్తారు. పట్టణం, పల్లెలు అనే తేడా లేకుండా నాగు పాము పుట్టల వద్ద స్థానిక దేవాలయాల వద్ద సుబ్రహ్మణ్య స్వామీ ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. పలు శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం వద్ద నాగుల చవితి సందర్భంగా భక్తులు పుట్టలో పాలు పోయటానికి ఉదయం నుండి బారులు తీరారు. పుట్టకు పూజలు చేసి పాలు పోసి తమని చల్లా చూడమంటూ నాగదేవతను వేసుకుంటున్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో నాగుల చవితి వేడుకలు మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కార్తీక మాసం నాగుల చవితి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి తెల్లవారుజాము నుండే పుట్టలో పాలు పోసేందుకు మహిళలు తరలివచ్చారు. నాగదేవత విగ్రహంపై పాలు పోసి, మొక్కలు చెల్లించుకుంటున్నారు. పుట్టపై దీపం వెలిగించి, పూలు, పండ్లు పెట్టి నాగేంద్రుడి కృపాకటాక్షాలు తమపై ఉండాలని పుట్ట మట్టి బొట్టు పెట్టుకొని పూజలు నిర్వహించారు భక్తులు. పలు జిల్లాలోని ప్రజలు తెల్లవారు జామునుండే ప్రత్యేక పూజలు చేస్తున్నారు. సిద్దేశ్వరాలయం, వేయి స్తంభాల గుడి, రామప్ప, కాళేశ్వరం లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నాగేంద్ర స్వామిని దర్శించుకుని పుట్టలో పాలు పోసి, ప్రత్యేక పూజలు చేస్తున్నారు మహిళ భక్తులు.

## బాబోయ్.! ఏపీకి మరో వర్ష గండం..

### ఈ ప్రాంతాలకు వర్షాలే వర్షాలు..

**ఏపీకి వర్షాలు ఇంకా తగ్గలేదు. రాష్ట్రానికి మరో అల్పపీడన గండం రానుంది. ఏపీకి వచ్చే 3 రోజులు వాతావరణ సూచనలు, ఉష్ణోగ్రతలు వివరాలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా...**

నిన్నటి ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉన్న ఉపరితల ఆవర్తనం మంగళవారం దక్షిణ మధ్య బంగాళాఖాతం, సగటు సముద్ర మట్టానికి 1.5 కిమీ ఎత్తులో విస్తరించి ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రంలో రాబోయే మూడు రోజులు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయో ఇప్పుడు



తెలుసుకుందామా.. ఉత్తర కోస్తాంధ్ర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, దక్షిణ కోస్తాంధ్రా, రాయలసీమ ప్రాంతాల్లో మంగళ, బుధువారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. రాబోయే రెండు రోజులులో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉంది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలలో గురువారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. అలాగే దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమలో గురువారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**నవంబర్ 05, మంగళవారం :** శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ది ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ.

## ఏపీ పింఛన్ దారులకు గుడ్‌న్యూస్..

### ఇకపై 3 నెలల పింఛన్ ఒకేసారి పొందొచ్చు!

**అమరావతి :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పింఛన్లకు సంబంధించి ఏపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది జనవరిలో కొత్త పింఛన్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద కొత్త పింఛన్‌లను మంజూరు చేయాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్




అధికారులను ఆదేశించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. నవంబర్ నుంచే కొత్త పింఛన్‌లకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో ఈ దరఖాస్తుల్ని పరిశీలించి జనవరిలో కొత్త పింఛన్‌లను అందజేయనున్నట్లు తెలిపారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సామాజిక భద్రత పింఛన్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు వరుసగా 2 నెలలు పింఛను తీసుకోకపోయినా 3వ నెల ఆ మొత్తం పింఛను కలిపి లబ్ధిదారుకు అందించాలని, వచ్చే డిసెంబరు నెల నుంచే మూడు నెలలకు ఒకసారి పింఛన్ తీసుకునే వెసులు బాటును అమల్లోకి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే భర్త చనిపోయిన వితంతువులకు సంబంధించి మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించిన మరుసటి నెల నుంచే వితంతు కేటగిరీలో పింఛను మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అనర్హులకు వివిధ కేటగిరీల్లో పెద్ద ఎత్తున పింఛన్లు మంజూరు అయినట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దగ్గర ఉన్న డేటా ఆధారంగా లబ్ధిదారుల జాబితాలను పరిశీలించాలని అధికారులను కోరారు. తనిఖీల్లో పింఛన్‌లకు అనర్హులైన వారి వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల వారీగా పంపి క్షేత్రస్థాయిలో మరోమారు సమీక్షించాలని అదేశించారు. ఈ దశలో కూడా అనర్హులుగా నిర్ధారణయితే పింఛన్ నిలిపివేయాలని తెలిపారు. ఒకవేళ అర్హుల పింఛన్లు తొలగిస్తే గ్రామసభల్లో ఫిర్యాదులు తీసుకుని.. నిబంధనల మేరకు పింఛను కొనసాగించాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియకు సంబంధించి ఎస్‌వోపీని తయారు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# రేపే మెగా డీఎస్సీ విడుదల..

### ఈసారి ఆన్‌లైన్ పరీక్షలకు సరికొత్త ప్లాన్‌తో వస్తున్న విద్యాశాఖ!

**మెగా డీఎస్సీ వెలువడే ఘడియలు సమీపిస్తున్నాయి. మరోవైపు విద్యాశాఖ వ్యూహాత్మకంగా డీఎస్సీ పోస్టుల నియామకాలకు సరికొత్త ప్లాన్లు రచిస్తోంది. బుధవారం నోటిఫికేషన్ విడుదలైన తర్వాత అదే రోజు నుంచి దరఖాస్తులను కూడా స్వీకరించనుంది..**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెగా డీఎస్సీ 2024 నోటిఫికేషన్ మరికొన్ని గంటల్లో విడుదల కానుంది. టెట్ ఫలితాలను సోమవారం విడుదల చేసిన విద్యాశాఖ ఇక మెగా డీఎస్సీ ప్రకటనకు సన్నద్ధమవుతుంది. బుధవారం (నవంబర్ 6వ తేదీన) మెగా డీఎస్సీ ప్రకటన విడుదల చేయనున్నట్లు ఇప్పటికే విద్యాశాఖ క్లారిటీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ కూడా రేపటి నుంచే ప్రారంభం కానుంది. మొత్తం నెల రోజుల పాటు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. డిసెంబర్ 6వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణకు సమయం ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక డీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో ఫిబ్రవరి 3వ తేదీ నుంచి మార్చి 4వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. దాదాపు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటన విడుదలకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. మొత్తం పోస్టుల్లో




ఎస్జీటీ 6371 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్లు 7725 పోస్టులు, టీజీటీ 1781 పోస్టులు, పీజీటీ 286 పోస్టులు, ప్రిన్సిపల్ 52 పోస్టులు, పీఈటీ 132 వరకు పోస్టులు ఉండనున్నాయి. రేపు వెలువడనున్న నోటిఫికేషన్‌లో ఈ పోస్టుల సంఖ్య కూడా మారే ఛాన్స్ లేకపోలేదు. కర్నూలు జిల్లాలో ఎస్జీటీ పోస్టులు అత్యధికంగా ఉన్నాయి. అత్యల్పంగా శ్రీకాకుళం జిల్లాలో ఉన్నాయి. అయితే టెట్ పరీక్షల మాదిరిగానే డీఎస్సీ పరీక్షలు కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో అనేక విడతల్లో పరీక్షలు నిర్వహించాల్సి వస్తుంది. ముఖ్యంగా ఎస్జీటీ పోస్టులకు పోటీ పడేవారు అధికంగా ఉండటంతో ఈ పోస్టులకు సంబంధించిన పరీక్ష నిర్వహణకు వారం రోజుల సమయం పడుతున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. దీంతో పరీక్షల ఫలితాలను నార్మలైజేషన్ చేసి విడుదల చేయాల్సి వస్తుంది. ఈ సమస్య లేకుండా ఉండేందుకు రెండు, మూడు జిల్లాలకు ఒకేసారి పరీక్ష నిర్వహిస్తే ఎలా ఉంటుందని కోణంలో విద్యా శాఖ యోచిస్తోంది. ఇది ఎంత వరకు సత్ఫలితాలను ఇస్తుందనే దానిపై కూడా ఆరా తీస్తున్నారు. మొత్తానికి విద్యాశాఖ డీఎస్సీ పరీక్షల నిర్వహణకు సరికొత్త ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై క్లారిటీ రావాలంటే రేపటి వరకు వెయిట్ చేయాల్సిందే..!

### వృత్తి విద్యా కోర్సులతో...

## ఉపాధి అవకాశాలు ఎక్కువ

**సంస్థ డైరెక్టర్ టి.జయన్న**



**గుంతకల్లు నవంబర్ 05 సూర్య న్యూస్ :** వృత్తి విద్య కోర్సులతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న అన్నారు. మంగళవారం శిక్షణ సంస్థ లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్ థియరీ పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షా పత్రాలను గుత్తి బ్రాంచి డైరెక్టర్ అరుణ్ కుమార్ విడుదల చేశారు.ప్రాక్టికల్స్ పరీక్షలు మరియు థియరీ పరీక్షలు సజావుగా సాగినట్లు జరిగినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

### 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని

## వైద్యా అధికారులకు వినతి

**మంత్రాలయం నవంబర్ 05 సూర్య న్యూస్ :** తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కర్నూల్ జిల్లా మంత్రాలయం మండలం కాచాపురం 104




సిబ్బంది వైద్యాధికారిణి డాక్టర్.వసంత కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదు కుటుంబాలను పోషించటం చాలా కష్టం అవుతుంది అని వాపోయారు.104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజాదనము వృధాకాకుండా చూడాలి అని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి.యఫ్ తిరిగి చెల్లించాలన్నారు. 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని డి.యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టు లో పెట్టాలి అని ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలను చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో 104 ఉద్యోగులు వెంకటేశ్వర్లు,అశోక్ మరియు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట లో రీసర్వే గ్రామ సదస్సు

**రీసర్వే ఆధారంగా భూ సమస్యల పరిష్కార మార్గం**

**దుత్తలూరు నవంబర్ 05 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ అలాగే ఆర్డీవో ఆదేశాలు మేరకు దుత్తలూరు మండలం కొత్తపేట సచివాలయంలో మంగళవారం రీసర్వే గ్రామ సభ



నిర్వహించడం జరిగింది.ఈ మేరకు తహశీల్దార్ వై నాగరాజు మాట్లాడుతూ గడిచిన గత అక్టోబర్ నెల 19వ తేదీ నుంచి మండలంలోని పలు గ్రామాల్లో రీసర్వే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏదైనా భూ సమస్యలు విస్తీర్ణం తేడాలు, పట్టాదారు పేర్లు, జాయింట్ ఎలక్ట్రిమ్స్, ఇటువంటి లోటు పాట్లు ఏమైనా ఉన్నట్లయితే అటువంటి సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించుకొను నిమిత్తము ప్రభుత్వము మరొక సారి ఇటువంటి మంచి అవకాశం కల్పించిందని అన్నారు.కాబట్టి భూమి ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామ సభలో వచ్చిన అర్జీలు స్వీకరించారు. ఇందులో భాగం గా తదుపరి కార్యక్రమాలు వివరాలు మేరకు నవంబర్ 8వ తేదీ ఏరుకొల్లు గ్రామ సచివాలయం లో, నవంబర్ 12వ తేదీ నర్రవాడ లో షెడ్యూల్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో కార్యక్రమాలు జరుగుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నందిగామ లో ఎక్సైజ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం..!

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 05 సూర్య న్యూస్** నందిగామ మున్సిపాలిటీ పరిధిలో గల మద్యం షాపుల యాజమానులు ప్రభుత్వ అనుమతులు లేకుండా అడ్డగోలుగా పర్మిట్ రూములు ఏర్పాటు చేసి మద్యం షాపులు నడుపుతున్నా సోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ నందిగామ టౌన్ లో గల మద్యం షాపుల యాజమానులు ప్రభుత్వ అనుమతులు లేకుండా అడ్డగోలుగా అదికారులను మేనేజ్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలను బేఖాతరు చేస్తూ తుంగలో తొక్కిన నందిగామ ఎక్సైజ్ అధికారులునందిగామ టౌన్ లో గల మద్యం షాపుల యాజమానులు గ్రామాలలో గల బెల్ట్ షాపులకు అడ్డగోలుగా మద్యం బాటిల్స్ ఇస్తున్నా సోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు ఇకనైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలను అదికారులు అమలు చేస్తారా లేక మద్యం షాపుల యాజమానులకు అదికారులు జీ హుజూర్ అంటున్నారు.ఇకనైనా నందిగామ మండలంలోని గ్రామాలలో స్పెషల్ టాస్కోర్స్ అధికారులు రంగంలోకి దిగి గ్రామాలలో గల బెల్ట్ షాపులను నిర్మూలిస్తారావేసి చూద్దాం.

## స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు

**పామిడి నవంబర్ 05 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబ సభ్యులే సమానంగా చూసుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమానికి



శ్రీకారం చుట్టారు కష్టపడిన కార్యకర్తలు గుర్తించి సభ్యత్వ నమోదు చేయించుకోవాలన్నారు. అందులో భాగంగానే గుంతకల్ నియోజకవర్గ శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో ఎనిమిదో వార్డు నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన నాయకులకు స్వచ్ఛందంగా మహిళలు తెదేపా నాయకులు ఆహ్వానించి సభ్యత్వ నమోదు చేయించుకుంటున్నారు.అనంతరం కార్యకర్తలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి మా కుటుంబ సభ్యులు మేము తెలుగుదేశం పార్టీలోనే ఉన్నాము ఇప్పుడు కూడా సభ్యత్వ నమోదు చేయించడానికి వచ్చిన కార్యకర్తలు అందరికీ మేమే స్వచ్ఛందంగా సభ్యత్వ నమో చేయించుకుంటున్నామన్నారు. ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన బీసీలకు రాజ్యాధికారం మండల ఉద్దేశంతోనే నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించారు మా ప్రాణం ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీలోనే ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అశ్వత్థ వెంకటేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**ప్రతి కార్యదర్శి అంకితభావంతో విధులు నిర్వహించండి : పత్తికొండ డి ఎల్ పి ఓ వీరభద్రప్ప**

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 05 సూర్య న్యూస్** మారుమూల గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పు అని, పత్తికొండ డిఎల్పిఓ వీరభద్రప్ప పేర్కొన్నారు. మంగళ వారం మండల కేంద్రమైన చిప్పగిరి సచివాలయంలో ఇన్చార్జి యూ ఓ పి ఆర్ డి బాలన్న ఆధ్వర్యంలో పంచాయతీ కార్యద ర్శులతో కలిసి అత్యవసర ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిఎల్పిఓ వీరభద్రప్ప మాట్లాడుతూ గ్రామాల్లో శానిటేషన్, చెత్త సంపద, డ్రింకింగ్ వాటర్, వీధిలైట్లు, రోడ్లు వంటి వాటికి ముఖ్య ప్రాధాన్యతను పంచాయతీ కార్యదర్శులు ఇవ్వాలన్నారు. శానిటేషన్ ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను గ్రామాలలో వీధులను శుభ్రపరిచి ప్రజలు ఆరోగ్యంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహించి





అధికారులు ప్రజలు మన్ననలు పొందాలని పేర్కొన్నారు.ప్రతి కార్యదర్శి ఈ అంశాలను కచ్చితంగా పాటించాలన్నారు. అలాగే ప్రతి గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేరు చేసి దానిని తీసుకెళ్లి చెత్త సంపద కేంద్రాల్లో ఉంచి దాని ద్వారా కంపోస్ట్ ఎరువు తో ఉపయోగాలను కూడా ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో కార్యదర్శులు ముందస్తు చర్యలు చేపట్టి సంరక్షించాలని కోరారు.గ్రామాలలో సమయపాలన పాటించక, విధులకు సరిగా హాజరుకాక, ప్రభుత్వ ఆదేశాలను పాటించని కార్యదర్శులపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామన్నారు. అలాగే చిప్పగిరిలో సచివాలయ రోడ్డు నుండి నాగభూషణ్ అంగడివైపు నూతనంగా నిర్మించిన పైప్ లైన్ నుండి క్రమము తప్పకుండా నీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుం టామని డి ఎల్ పి ఓ పేర్కొన్నారు. అనంతరం చిప్పగిరి పంచాయతీ కి సంబంధించిన రికార్డులను, రికార్డు తీర్మానాలను, పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సురేంద్రనాథ్, నరసింహ, సుధీర్, ప్రమీల, తోపాటు తదితర కార్యదర్శులు పాల్గొన్నారు.

### ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న కళాశాల యాజమాన్యాలపై

## చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ నాయకులు

**హిందూపురం నవంబర్ 05 సూర్యన్యూస్ :** స్థానిక పట్టణం లోని వివిధ కళాశాలయాజమాన్యం ఫీజుల పేరు లో విద్యార్థుల ను వేదిస్తున్న కళాశాల ల పై చర్యలు




తీసుకోవాలి ఎస్ ఫ్ ఐ నాయకులు మంగళవారం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా డిగ్రీ విద్యార్థులకు మూడవ సెమిస్టర్ మరియు ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫీజు కట్టించుకోవడానికి ఈనెల ఆరవ తేదీన చివరి తేదీగా ఎస్కే యూనివర్సిటీ అధికారులు తెలుపడం జరిగింది. కానీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు గత సంవత్సరానిది విద్యాదీవెన ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ ఉండడం వల్ల విద్యార్థులు ఆఫీజులు కళాశాలలకు చెల్లించలేదు డిగ్రీ కళాశాల యాజమాన్యం పెండింగ్ లో ఉన్న ఫీజులు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు కట్టించుకుంటామని లేదా పరీక్ష ఫీజు కట్టించుకోమని తెగేసి విద్యార్థులకు చెబుతున్నారు గత ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ని ఇవ్వలేదు కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో గెలిచిన వెంటనే బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ రిలీజ్ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు రిలీజ్ చేయలేదు దాని మూలంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి కనుక అధికారులు ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని అదేవిధంగా యూనివర్సిటీ అధికారులు స్పందించి పరీక్ష ఫీజులు సందర్భంగా కళాశాల ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న డిగ్రీ కళాశాల పైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్,ఆఫ్రిద్, హుస్సేన్, తరుణ్, హసేన్,బాబా, ఫక్రుద్దీన్, కిరణ్, రంగా,తదితరులు పాల్గొన్నారు.

### హోం మంత్రిని కలిసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు

## ఆర్.జితేందర్ గౌడ్

**పామిడి నవంబర్ 05 సూర్య న్యూస్** ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా అనంతపురం జిల్లాకు వచ్చినటువంటి రాష్ట్ర హోంమంత్రి



వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యు లు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జితేంద్ర గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు పుష్పగుచ్ఛం అందించారు అనంతరం హోం మంత్రి మాట్లాడుతూ ఏం పెద్దాయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని నియోజకవర్గంలో స్థితిగతుల గురించి ఆరా తీశారు అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజల కోసం పనిచేసే ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు అందుకోసమే నా ప్రాణం ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని తెలియజేశారు.

### పేకాట స్థావరాలపై...

## దూకుడు పెంచిన పోలీసులు

**రూ.26,100 నగదు స్వాధీనం**

**పేకాట ఆడుతున్న 13 మందిని అరెస్ట్ చేసి నా పోలీసులు**

**రాయదుర్గం నవంబర్ 05 సూర్య న్యూస్** మండల పరిధిలో ని డి. హీరేహాళ్ గ్రామ శివారు లో పేకాట ఆడుతున్న 13 మంది వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు వారి వద్ద నుండి 26. 100 రూపాయలు నగదు పేక ముక్కలను




స్వాధీనం చేసుకున్నారు రూరల్ సీఐ వెంకటరమణ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎవరైనా పేకాట, మట్కా, గంజా బెట్టింగ్ బెల్ట్ షాపులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సిఐ వెంకటరమణ హెచ్చరించారు. ఎవరైనా సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.

### ప్రభుత్వాలు మారినా అధికారులు మారినా మారని నందిపాడు

## ఎస్సీ కాలనీ రోడ్ల దుస్థితి..!

**ఎస్సీ కాలనీ అంటే ఎందుకు అంత చులకన భావం అంటున్న కాలనీ వాసులు..!**

**చినుకు పడితే చాలు సముద్రాన్ని తలపిస్తున్న నందిపాడు ఎస్సీ కాలనీ రోడ్లు**

**మురికి నీరు నిల్వ ఉండటం వలన విజృంభిస్తున్న దోమలు..భయాందోళనలో ఎస్సీ కాలనీ ప్రజలు**

**ఎన్ని సార్లు విన్నవించుకున్నా పట్టించుకోని అధికారులు**

**అసలే సీజన్ కావడంతో భయంతో బిక్కు బిక్కు మంటున్న ఎస్సీ కాలనీ ప్రజలు**

**జ్వరాలతో మగ్గుతున్న నందిపాడు ఎస్సీ కాలనీ**

**దుత్తలూరు నవంబర్ 05సూర్య న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఇటీవల కురిసినటువంటి భారీ వర్షాల నేపథ్యంలో దుత్తలూరు మండలం నందిపాడు ఎస్సీ కాలనీ లోని రోడ్ల మీద అక్కడక్కడ భారీగా నీరు నిల్వ ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ వాసులు మాట్లాడుతూ, ఈ మధ్య మండలం లో పడినటువంటి భారీ వర్షాల కారణంగా కాలనీలోని రోడ్ల మీద అక్కడక్కడ పెద్ద ఎత్తున నీరు నిల్వ ఉండడంతో నడవడానికి కూడా చాలా ఇబ్బందికరంగా ఉందని కాలనీ వాసులు వాపోతున్నారు.అసలే సీజన్ కావడంతో నిల్వ ఉన్నటువంటి నీటి మీద దోమలు వాలి గుడ్లు పెడతాయని ,అనంతరం దోమలు ఎక్కువగా





విజృంభించి అవి కుట్టడం వలన జ్వరాలు, మరియు డెంగ్యూ, మలేరియా, మోదకాలు వంటి అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని, కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లిన పాపాన పోలేదని వారి ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వర్షాలు పడి ఇన్ని రోజులు అవుతున్నా ఇప్పటి వరకు అధికారులు ఎస్సీ కాలనీలో రోడ్లు మీద ఉన్న వర్షపు మురికి నీటి విషయంలో మాకేమి పట్టదు అన్నట్టు వ్యవహరించడం పై, ఎస్సీ కాలనీ అంటే ఎందుకింత చిన్నచూపు అని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక సచివాలయంలో పంచాయతీ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా ఇప్పటి వరకూ ఎటువంటి స్పందన లేదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీరు నిల్వ ఉన్న రోడ్లను సందర్శించి వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరారు.

# వ్యవస్థలను కదిలించే శక్తి మీడియాకు ఉంది

**చిప్పగిరిలో ఏపీ డబ్ల్యూ జేఎఫ్ 17వ ఆవిర్భావ దినోత్సవం**

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 05 సూర్య న్యూస్** సమాజంలో అవినీతిలో,కూరుకుపోయి, ఉన్న వ్యవస్థలను కదిలించే శక్తి మీడియాకు ఉందని, చిప్పగిరి ఎంపీపీ జూటూరు హేమలత భర్త , వైసిపి మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో ఏపీడబ్ల్యూ జేఎఫ్ 17వ ఆవిర్భావ దినోత్సవం చిప్పగిరి మండలం ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు యూసుఫ్ ఆధ్వర్యంలో మండలంలోని పాత్రికేయు లందరితో కలిసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు చిప్పగిరి మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్యతో పాటు, అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు, మేకల దామోదర్, గుమ్మనూరు జయన్న,మండల కార్యాలయ సిబ్బంది, తో పాటు ఏపీయూడబ్ల్యూజేఎఫ్



కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు చిప్పగిరి గోవిందరాజులు, ఆలూరు తాలూకా అధ్యక్షుడు కృష్ణ, నేమకల్లురవి, నాగరాజు, తదితర పాత్రికేయులు హాజర య్యారు. ముందుగా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిందాబాద్, జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి, అంటూ నినాదాలు చేసి అనంతరం కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవాన్ని ఉద్దేశించి వైసిపి మండల కన్వీనర్ మారయ్య మాట్లాడుతూ, జర్నలిజం నాలుగో స్తంభమని జర్నలిజం తో అభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామా లలో తెలియని సమస్యలను జర్నలిజం ద్వారా వాటిని ప్రజలకు తెలియజేసి పరిష్కా రానికి జర్నలిస్టులు తమ వంతు కృషి చేస్తారని కొనియాడారు. ఈరోజు ఏపీ ఏపీ డబ్ల్యూ జేఎఫ్ 17వ దినోత్సవం చిప్పగిరిలో ఇలా పెద్ద ఎత్తున జరుపుకోవడం సంతోషకరమన్నారు. మండల కన్వీనర్ మారయ్య ను జర్నలిస్టు సంఘాల నేతలు శాలువా పూలదండలతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 06 నవంబర్, 2024

### భక్తి శ్రద్ధలతో నాగేంద్రునికి...

# మహిళల పూజలు

**జగ్గయ్యపేట నవంబర్05 సూర్యన్యూస్** నాగుల చవితి సందర్భంగా పట్టణంలోని విద్యానగర్లో వేంచేసి ఉన్న నాగలక్ష్మి అమ్మవారి దేవాలయం వద్ద భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉన్న పుట్టలోను, సత్యనారాయణ పురం తోటలో ఉన్న పుట్టవద్ద, మఠం శివాయయం వద్ద పుట్టలోనూ,శాంతి నగర్ వద్ద పుట్టలోనూ,పట్టణ శివార్లలోని పలు పుట్టల వద్ద మహిళలు పాలు పోసి పూజలు చేశారు.తమ కుటుంబాలను చల్లగా చూడాలని నాగేంద్రుని ప్రార్ధించారు.ఇదిలావుండగా నాగలక్ష్మి అమ్మవారి దేవాలయం 36 వ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 16వ తారీకు ఉదయం 4 గంటలకు పంచామృతాలతో అభిషేకం , లక్ష గాజుల అలంకారం, గణపతి హెూమం, మహాలక్ష్మి హెూమం, నవగ్రహ మరియు చండీ హెూమం జరుగుతాయని తదుపరి అన్నదాన కార్యక్రమం జరుగుతుందని. గాజుల అలంకారం కోసం భక్తులు ఎవరైనా గాజులు, పసుపు, కుంకుమ అందజేయవచ్చు అని ఆలయ అర్చకులు మార్తి సాంబమూర్తి శర్మ తెలియజేశారు.అన్నదాన కార్యక్రమానికి ధన, ధాన్య, వస్తు రూపంలో భక్తులు సహాయం అందించాలని స్వయంభు నాగలక్ష్మి అమ్మవారి దేవాలయం ఆలయ ప్రైవేట్ ఇంప్రూవ్మెంట్ కమిటీ వారు కోరారు.



## గ్యాస్ సిలిండర్లు పేలి పూరి గుడిసెలు దగ్ధం

**ఐదు లక్షల నష్టం**


**మహానంది నవంబర్ 05 సూర్య న్యూస్:** గ్యాస్ సిలిండర్లు పేలి గుడిసెలు దగ్ధమైన ఈ ఘటన మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. కొత్తకోట్టాలకు చెందిన తండ్రి నక్క సుబ్బుడు, తన కుమారుడు లింగమయ్య మేకలు మేపుతూ జీవనం సాగిస్తున్నారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో మంటలు చెలరేగి, రెండు గ్యాస్ సిలిండర్లు పేలి, గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో, ఒక్కసారిగా స్థానికులు ఉలిక్కిపడ్డారు. వెంటనే గమనించిన స్థానికులు మంటలార్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న నంద్యాల అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపుచేశారు. అప్పటికే పూరి గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో గుడిసెల్లో ఉన్న సుమారు రూ. లక్ష రూపాయల నగదు, రెండు తులాల బంగారం, మూడు మేక పిల్లలు,సామగ్రి, బట్టలు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు 5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు.తమని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



### మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సదస్సుకి బయలుదేరిన

## ఎమ్మార్పీఎస్ నాయకులు

**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 05 సూర్య న్యూస్ :** మిరియాల గూడ పట్టణం నుండి హైదరాబాదుకు ర్యాలీగా ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు ఆధ్వర్యంలో మాదిగలు బయలుదేరారు.విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామజికంగా వెనుకబాటుకు రాజకీయ పార్టీలు అవలంబిస్తున్న విధానాలపై భవిషత్ కార్యాచరణ కొరకు 05-11-2024 నాడు హైదరాబాద్ హబ్సిగూడ సుప్రభాత్ హెూటల్ లో నిర్వహించిన రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిధులుగా మేడి పాపన్న పాల్గొననున్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ కాకుండా మాదిగలను అనిచివేస్తూ దొరల రాజ్యంలో ఉన్నటువంటి విధి విధానాలపై రేపు జనవరిలో జరగబోయే చలో హైదరాబాద్ హాలో మాదిగ కార్యక్రమాన్ని చేపట్టాలని మాదిగల దమ్ముంటే చూపించి మా హక్కులు మాకు కావాలని ఏబిసిడి వర్గీకరణ అయ్యేంతవరకు ఉద్యమం ఆగదని బిజెపికి పార్టీకి,కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు కత్తుల తులసి దాస్,నూక మండలానికి పంగు కాశయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బలుగూరి పౌలు,నగేష్ రాష్ట్ర నాయకులు మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు ఇంద్రపల్లి శ్రీనివాస్, దామరచర్ల మండల అధ్యక్షులు గద్దల సత్యం, వేములపల్లి మండల అధ్యక్షుడు వల్లపు దాస్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సై రాజుని సన్మానించిన సిపిఐ నాయకులు

**జగ్గయ్యపేట నవంబర్05 సూర్య న్యూస్** ఇటీవల జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ -1 గా పదవి బాధ్యతలు చేపట్టిన జి రాజుని భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ ) నాయకులు మంగళవారం పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు.ఇటీవల కాలంలో పట్టణంలో మహిళలపై, విద్యార్థినులపై పోకిరిల వేధింపులు ఎక్కువయ్యాయని వాటిని నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని కోరారు.అదేవిధంగా విజయవాడ రోడ్డు,కోదాడ రోడ్డులలో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు ఎక్కువయ్యాయని వీటి కారణంగా ట్రాఫిక్ కి పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆక్రమణలు తొలగించాల్సిందిగా కోరారు. యువకులు బైకులపై విచ్చలవిడిగా తిరుగుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, సైలెన్సర్లు తీసివేసి ఒకే బైకు పై ముగ్గురు నలుగురు తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇలాంటి వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ఎస్సైని కోరారు.పట్టణంలో నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజు వారికి హామీ ఇచ్చారు. సిపిఐ నాయకులు అంబోజీ శివాజీ, జూనెబోయిన శ్రీనివాసరావు,మాశెట్టి రమేష్ బాబు,అసదుల్లా, షేక్ జానీ, మెటికల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



### ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా పెంపు పట్ల హర్షం వ్యక్తం చేసిన

# ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు

**హిందూపురం నవంబర్ 05 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను రెండు శాతం నుండి మూడు శాతానికి పెంచడం పట్ల ఉపాధ్యాయ సంఘం, సత్య సాయి జిల్లా అధ్యక్షుడు బి శివకుమార్ హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల ఎక్కువమంది విద్యార్థులు, క్రీడలను కెరీర్ గా ఎంచుకునే అవకాశం ఉంది.రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు లక్ష్యాలతో పాలసీకు రూపకల్పన చేయడం మాకు చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. ఒలంపిక్స్ ఏషియన్ గేమ్స్ విజేతలకు ఇచ్చే బహుమతిని భారీగా పెంచడం పట్ల యావత్



క్రీడాలోకం హర్షిస్తోంది. అందరికీ క్రీడలు నినాదం తీసుకు రావడం చాలా గొప్ప విషయం గ్రామీణ క్రీడ ఆణిముత్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం పుష్కలంగా ఉంది. ఆటలు ఆడే వాళ్లకు గుర్తింపు, గౌరవం ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలియపరచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.హర్షం వ్యక్తం చేసినవారిలో బి శివకుమార్ ఉపాధ్యాయ సంఘము అధ్యక్షులుకే వెంకటేష్ కార్యదర్శి,జి. రామకృష్ణ, కోశాధికారిబి రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు రాష్ట్ర నాయకులు రామకృష్ణ,సురేష్ త దితరులు ఉన్నారు.

### విద్యుత్ ట్రూ అప్ చార్జీలు

## ఉపసంహరించాలి: సీపీఐ

**జగ్గయ్యపేట నవంబర్ 05 సూర్యన్యూస్ :** ఇంధన చార్జీల పేరిట విద్యుత్ వినియోగదారులపై మోపిన ట్రూ అప్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని జగ్గయ్యపేట భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం డిపో సెంటర్ లో ఉన్న విద్యుత్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి ఆంబోజి శివాజి, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావులు మాట్లాడుతూ అదనపు ఇందనం చార్జీల పేరిట ట్రూ అప్ భారం ప్రతిపాదిస్తూ మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు నోటిఫికేషన్లు జారీ చేయడం అన్యాయం అన్నారు.ఇటీవల వేసిన 6,072 కోట్ల ట్రూ అప్ భారం ఇంకా అమలులోకి రాకముందే అంతకు రెట్టింపు భారాన్ని అదనంగా ప్రజలపై మోపడం దారుణం అన్నారు.మొత్తం కలిపి ప్రజలపై 17 వేల కోట్ల రూపాయలు భారం మోపడం శోచనీయమన్నారు.దీని ప్రకారం యూనిట్ విద్యుత్తుకు గరిష్టంగా రెండున్నర రూపాయలు అదనంగా చెల్లించాల్సి వస్తుందని తెలిపారు.ఎన్నికల సమయంలో విద్యుత్ ఛార్జీలను పెంచమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను దారుణంగా మోసం చేసిందనితీవ్రంగావిమర్శించారు.మోసపూరితమైన ట్రూ అప్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రజలపై మోపిన17 వేల కోట్ల రూపాయల ట్రూ అప్ భారాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోకపోతే ప్రజల నుండి ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు మాశెట్టి రమేష్ బాబు,పోతుపాక వెంకటేశ్వర్లు,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మహమ్మద్ అసదుల్లా,సిపిఐ నాయకులు భోగ్యం నాగులు,మెటికల శ్రీనివాసరావు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పంట పొలాలను పరిశీలించిన అధికారులు

**వ్యవసాయ అధికారి లీనా వసుంధర**

**పామిడి నవంబర్ 05 సూర్య న్యూస్** మండల పరిధిలో గజరాంపల్లి గ్రామ పొలాలలో మంగళవారం అగ్రికల్చర్ అధికారులు ఆధ్వర్యంలో పర్యటించి రైతులు సాగు చేసిన వరి పంటను పత్తి పంటను పరిశీలించిన తర్వాత రైతులకు సలహాలు సూచనలు అందించారు అనంతరం రైతులతో మాట్లాడుతూ వరిలో సాగి అదిగ దిగుబడి చేయాలంటే ముందుగా వరి నాటేటప్పుడు వరి మధ్యలో 90 సెంటీ మీటర్లు కచ్చితంగా గ్యాప్ ఉంటే అధిక దిగుబడి వస్తుంది వీటితోపాటు పత్తి పంటలో కూడా తగు జాగ్రత్తలు తీసుకొని గులాబీ రంగు పురుగు వచ్చినప్పుడు ఏ జాగ్రత్త తీసుకుని వాటిని సంబంధించిన మందులు పిచికారి చేస్తే రైతు ఎప్పటికీ ఇబ్బందులు గురికాకుండా ఉంటారు ఎందుకంటే రైతులు బాగుంటే రాష్ట్రం తో పాటు ప్రతి ఒక్క రైతు బాగుంటేనే మనం కూడా బాగుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వెంకట రాముడు ,లక్ష్మన్న, అగ్రికల్చర్ అధికారులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







### శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం ఈవోకి

## వినతి పత్రం అందజేత

**గుంతకల్లు నవంబర్ 05 సూర్య న్యూస్ :** శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయము పర్యవేక్షణ మరియు సేవా సమితి ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడినటువంటి వినతి పత్రాన్ని ఆలయ ఈవో వాణి కి ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పర్య వేక్షణ సమితి కన్వీనర్ శ్రీనాథ్ గౌడ్ ,మరియు కో కన్వీనర్లు కందుకూరి కృపా కర్, సోమశేఖర్, భాస్కర్ రంగయ్య, పూల రమణ, అరుణాచల నరసింహులు, పి. రాము రాయల్ మాట్లాడుతూ కసాపురం దేవాలయంలో భక్తాదుల సంఖ్య పెరుగుతున్నది అదే పద్ధతిలో ఆదాయం కూడా పెరుగుతూ ఉంది. కానీ దేవాలయంలో ఎలాంటి అభివృద్ధి జరగటం లేదు పైగా భక్తాదులకు బస చేసేందుకు ఇచ్చే వసతి గదులు శుభ్రంగా లేవు. ఫ్యాన్లు, లైట్లు ఏసీలు సక్రమంగా మరుగుదొడ్లు మరమత్తులు చేయటం లేదు. కనుక భక్తాదులు ఆరుబయట పరిసరాలలో పార్కులలో చెత్త కుప్పల మధ్య దుర్గంధము వస్తుంది.ఒక వైపు చలి దోమల బెడదతో రాత్రంతా చీకట్లలో జాగారం చేస్తున్నారు.అవినీతికి అంతులేకుండా పోతున్నది దేవాలయంలో పనిచేసే కొందరు సిబ్బందికి, పూజారులకు మొత్తం స్వామి పై కన్నా ఎక్కువగా ఆదాయ వనరులపై దృష్టి మరలుతున్నది. ఏదో కొంతమంది మాత్రమే నిస్వార్థ నిజాయితీపరులు ఉన్నారు. భక్తులకు ఉచిత ప్రసాదాలు, అన్నదానము కూడా పారదర్శకంగా చేయడం లేదు. తలనీలాలు ప్రసాదాల తయారీ తదితర దేవాలయ వర్కులు టెండర్లు నందు అధికార రాజకీయ అవినీతి లేకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అదేవిధంగా దేవాలయం యొక్క ఔన్నత్యం పవిత్రతలను కాపాడుటకు తగిన చర్యలు తీసుకోవాలనీ,అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. సీసీ కెమెరాల డిస్ప్లే బహిరంగంగా ఉంచాలి మూడు నెలల డేటా నిల్వ ఉండేటట్లు చేయాలి. ముఖ్యంగా ఈవోను డిప్యూటీ కమిషనర్ ర్యాంక్ ఉండేవారిని నియమించాలి. ఉచిత ప్రసాదాలు భక్తులకు ప్రతిరోజు ఒక స్పూన్ మాత్రమే పెట్టిన సాయంత్రం వరకు అందరికీ ఇవ్వాలి. ఉచిత భోజనాల టోకెన్లు అందరికీ ఇవ్వాలి. ఈవో,ఏ. ఈవో , సూపర్డెంట్ మరియు ఆఫీస్ సిబ్బంది ఆలయంలో తిరుగుతూ ఉండాలి. అదేవిధంగా శిథిలా వ్యవస్థకు చేరినటువంటి వసతి గృహాలను తొలగించి నూతన వసతి గృహాలను చేపట్టాలి. అదేవిధంగా ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ వెంటనే అమలు పరచాలి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

**ముక్కులు తీర్చుకున్న భక్తులు**

**కావలి నవంబర్ 05 సూర్య న్యూస్** భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకను ఘనంగా జరుపుకున్నారు కావలి పట్టణ ప్రజలు కార్తీక మాసంలో మొదటి మంగళవారం నాడు నాగుల చవితి రావడంతో తెల్లవారుజాము నుండి భక్తులు నాగదేవత పుట్ట చుట్టూ ప్రదక్షిణలు చేసి దారాలు చుట్టి పుట్టలో పాలు గుడ్లు పండ్లు నైవేద్యం పెట్టి పసుపు కుంకుమలతో మోక్కలు తీర్చుకున్నారు.కావలి పట్టణంలో పలు నాగదేవత పుట్టల వద్ద భక్తులు తమ మొక్కలను చెల్లించుకున్నారు. సిరిపురం సమీపంలో శ్రీ శ్రీ నాగ దేవత పుట్ట మందిరం వద్ద భక్తులు బారులు తీరారు.కావలి రూరల్ మండలం ముసునూరు లో వేలిసి ఉన్న నాగదేవత పుట్టకు ఉదయం నుంచి భక్తులు పూజా కార్యక్రమం ఆచరించారు.నాగదేవతకు ఎంతో ఇష్టమైన చలిమిడి పాలు నెయ్యి నైవేద్యంగా పెట్టి, ఆనంతరం భక్తులకు ప్రసాదంగా పంచిపెట్టారు.ముసునూరు సాయిబాబా మందిరంలో ఉన్న పుట్టకు పలువురు మహిళలు తమ మోక్కులను చెల్లించుకున్నారు.





# కాకాణి హౌస్ అరెస్ట్ - పరిస్థితి ఉద్రిక్తతం

**హౌస్ అరెస్ట్ చేసేందుకు కారణాలు ఎంటి అని ప్రశ్నించిన కాకాని**


**నెల్లూరు నవంబర్ 05 సూర్య న్యూస్ :** మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ని నెల్లూరులోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.సోమిరెడ్డి అవినీతిని బట్టబయలు చేసేందుకు రైతులతో కలిసి కనుపూరు కాలువకు బయలుదేరిన కాకాణిని పోలీసులు అడ్డుకొని గృహ నిర్బంధంలో ఉంచారు.విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాకాణి నివాసానికి భారీగా తరలిరావడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని అడ్డుకునేందుకు తెలుగుదేశం పార్టీ విఫల యత్నం చేసి, చివరకు హౌస్ అరెస్ట్ చేయడంతో పోలీసులు



పై మండిపడిన కాకాణి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాము సోమిరెడ్డిని అడ్డుకొని ఉంటే, అల్లీపురం నుండి కూడా బయటకు రాలేకపోయేవాడని ఘాటుగా విమర్శించరు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి.సోమిరెడ్డి విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతూ, నవంబర్ 11వ తేదీ వరకు టెండర్లకు గడువు ఉన్న నామమాత్రంగా ముందుగానే పనులు ప్రారంభించి, కోట్లు కొల్లగొట్టడానికి వేసిన స్కెచ్ బహిర్గతం అవుతుందని సోమిరెడ్డి భయపడి పోలీసులను పురమాయించాడు అని హాట్ కామెంట్స్ చేసారు.సోమిరెడ్డి అవినీతికి, అక్రమాలకు అంతులేకుండా,



కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని కొల్లగొడుతుంటే చూస్తూ ఊరుకుంటామా! అంటున్న కాకాణి మండిపడ్డారు.పోలీసులు సోమిరెడ్డి అవినీతికి భద్రత కల్పిస్తూ, వాస్తవాలు తెలుసుకోవడానికి సోమిరెడ్డి దోపిడీ ప్రజలకు తెలియజెప్పడానికి బయలుదేరుతున్న తమను అడ్డుకోవడం తోనే కూటమి ప్రభుత్వ నైజం బయటపడిందన్నరు. సోమిరెడ్డి అవినీతి పై పోరాటం కొనసాగుతుంది తప్ప వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పిన కాకాణి గోవర్ధన్ రెడ్డి.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# కెరియర్ గైడెన్స్ పైన సెమినార్

## వివిధ అంశాలపై ప్రసంగించిన ఎంఈఓ లావూరి బాలు నాయక్

**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 05 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ఆవరణలో 9వ,10 వ తరగతి పిల్లలకు కెరియర్ గైడెన్స్ సెమినార్ ను నిర్వహించారు.ప్రముఖ వెలాసిటీ ఎడ్యుకేషనల్ సొల్యూషన్స్,హైద్రాబాద్ వారి సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.భవిష్యత్తు లో ఏమి చదువుకోవాలి? ఎలా చదువుకోవాలి?ఏ కోర్సును ఎంచు కోవాలి? వంటి తదితర అంశాల పైన వక్తలు ప్రసంగించారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ వక్త పవన్ కుమార్, ఫ్యూచర్డాట్స్ ,హైద్రాబాద్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రసంగిస్తూ భవిష్యత్తులో చెయ్యవలసిన కోర్సులు, ఉద్యోగాలు,ఏరకమైన నాణ్యతను,మెళకువలను నేర్చుకోవాలి. ఏ ఏ విషయాలపై అవగాహన పెంచుకోవాలి అనే విషయం పై పిల్లలకు మంచి




అవగాహన కల్పించారు.భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలను పొందడానికి దాని కోసం ఎలా సన్నద్ధమవ్వాలి అనే విషయం పై వక్తలు కూలంకషంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ వెలాసిటీ ఎడ్యుకేషనల్ సొల్యూషన్స్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.వి. కె. రామన్,పాఠశాల ప్రిన్సిపాల్.కె కె.జయ రాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్,ప్రముఖ జర్నలిస్టు, లెక్చరర్ చెన్నూరి రవి కుమార్, న్యాయవాది గూడూరు శ్రీనివాస రావు ఇతర విషయ సంబందిత 9వ మరియు 10 వ తరగతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పిల్లల తో పాటు వారి తల్లి దండ్రులు కూడా అధికంగా పాల్గొన్నారు. అంతే కాకుండా గత సంవత్సరం పదవ తరగతి లో జి. పి. ఏ. 10/10,9.8 సాధించిన పిల్లలకు నగదు బహుమతిని ఎం ఈ ఓ లావూరి బాలు నాయక్ చేతుల మీదుగా అందించారు.

## రైతులను పట్టబగలే మోసం చేస్తున్న ఎరువుల దుకాణాలు యాజమాన్యం వారు..?

**పామిడి నవంబర్ 05 సూర్య న్యూస్** ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే రైతులకు బాగుపడతారని ఉద్దేశంతో రైతులందరూ కలిసికట్టుగా పనిచేసే ఎన్డీఏ ప్రభుత్వానికి ఓట్లు



వేసి గెలిపిస్తే రైతులకు మాత్రం ఏ మాత్రం న్యాయం జరగడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు వివరాల్లోకి వెళితే గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి కొంత మంది ఎరువులు దుకాణాలు వారు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి ఇష్టారాజ్యంగా మందుల రేట్లు విక్రయించి రైతులను పట్టపగలే మోసం చేస్తున్నారు ఎందుకంటే రైతు తీవ్ర అప్పుల బాధలో ఉండి తోటలు వరి సాగు చేసుకుంటే అందులో పిచికారి చేసే ఎరువులు మందుల రేట్లు ఇష్టారాజ్యంగా ధరలు పెంచేసి రైతులను మోసం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు ఎందుకంటే ఇక్కడ మందుల రేట్లు ఎవరికీ తెలియకపోవడంతో గడ్డి మందు లీటర్ 500 నుంచి 600 రూపాయలు తీసుకుంటున్నారు ఆ మందులే పక్కన ఉన్నటువంటి గుత్తి ఉన్న ఎరువులు దుకాణంలో ఐదు లీటర్లు మందు 1350 రూపాయలు తీసుకుంటున్నారు వీటితో పాటు ఉరవకొండలో కొన్ని ఎరువులు దుకాణాలు కూడా 1400 నుంచి 1500 తీసుకుంటున్నారు ఏకంగా ఎక్కడ ఉన్నటువంటి కొంతమంది ఎరువులు దుకాణాల వారు ఇష్టారాజ్యంగా వ్యవహరించి రాజకీయ నాయకులు అండతో రైతులను నిలువు దోపిడీ చేయడమే గాక అక్కడ 1350 ఉన్న గడ్డి మందు ఇక్కడ దాదాపు 200 0నుంచి 2500 వరకు తీసుకోవడం గణాహారం ఎవరైనా రైతు వారిని ప్రశ్నిస్తే మీరు తీసుకొచ్చిన మందు సరిగా పనిచేయదు మా మందులు దుకాణాల్లో తీసుకుంటే బాగా మందులు పనిచేస్తాయని పగటిపాలు చెబుతారు ఇక్కడ ఉన్నటువంటి ఎరువులు దుకాణాలు వారు అధికార పార్టీలో అండదండలు ఉన్నాయని చెప్పడం గమనార్హం ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చర్యలు తీసుకోకుండా ఉన్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అగ్రికల్చర్ అధికారులు చర్యలు తీసుకుని రైతులను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

## హైకోర్టు ఏజీపీగా బూదవాడ యువ న్యాయవాది




**జగ్గయ్యపేట నవంబర్ 05 సూర్య న్యూస్** మండలంలోని బూదవాడ గ్రామానికి చెందిన యువ న్యాయవాది మూడవత్ రత్నను హైకోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు (ఏజీపీ) గా ఏపి ప్రభుత్వ న్యాయ కార్యదర్శి నియమించారు.ఈ సందర్భంగా రత్న మాట్లాడుతూ తన నియామకంకు సహకరించిన వారికి,గ్రామ ప్రజలకు,హై కోర్టు సీనియర్ న్యాయవాది గింజుపల్లి సుబ్బారావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి నారా లోకేష్ దృష్టికి జర్నలిస్టు సమస్యలు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కి వినతి పత్రం అందజేసిన నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA) నాయకులు**

**అమరావతి నవంబర్ 05సూర్య న్యూస్** జర్నలిస్ట్ సోదరులకు జరుగుతున్న అన్యాయాన్ని వారి కష్టాలను దృష్టిలో పెట్టుకొని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఫౌండర్



%డ% ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ నాయకులు ఉండవల్లి లోని మంత్రి నారా లోకేష్ నివాసంలో ఆయనను కలసి వినతిపత్రాన్ని అందచేసి సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు మాట్లాడుతూ రాజకీయాల లోనూ, పరిపాలనలోనూ స్వచ్ఛత విరాజిల్లడానికి, పరుగెత్తే కాలంతో సమాంతరంగా ప్రజల ముంగిటికి వార్తలు అందించే విలేకరులు ప్రతి దినం ఎన్నో దాడులను, బెదిరింపులను ఎదుర్కొంటున్నారు. కొందరు జైళ్ల పాలవుతున్నారు, మరికొందరు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పత్రికా స్వేచ్ఛ ప్రతీ సమాజానికి, వ్యక్తి జీవనానికి అత్యంత కీలకమైనది. ఆ దేశంలో కానీ, సమాజంలోకానీ పత్రికా స్వేచ్ఛను నియంత్రించడమంటే ఆ సమాజాన్ని అంధకారంలోకి నెట్టివేయడమన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ని కోరినట్లు తెలియజేశారు.జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని, జర్నలిస్టులకు సంక్షేమ రక్షణ విషయంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలియచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నాయకులు కృతజ్ఞతలు తెలియచేసారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసిన వారిలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు, నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ నేషనల్ ప్రెసిడెంట్ మద్దినేని మానస, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు కాట్రగడ్డ శ్రీధర్, గడ్డం నాగరాజు, గొల్లమందల జయరాజు ఉన్నారు.

## ప్రాణాలైనా అర్పిస్తాం యూరినియం ను తవ్వనివ్వం

**తెదేపా టౌన్ ఉపాధ్యక్షులు కుక్కల తిమ్మయ్య**


**దేవనకొండ నవంబర్ 05సూర్య న్యూస్** ప్రాణాలైనా అర్పిస్తాం యూరినియం ను తవ్వనివ్వం అని దేవనకొండ తెదేపా టౌన్ ఉపాధ్యక్షులు కే. తిమ్మయ్య అన్నారు.



అనంతరం వారు మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ అయిన శ్రీ చెన్నకేశవ స్వామి అటవీ ఫారెస్ట్ నందు కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన యురేనియంతవ్వకాలను అడ్డుకుంటామని ఆయన అన్నారు.యూరినియం తవ్వడం వలన దానినుండి వచ్చే వ్యర్తపదార్థాలు భూమిలోకి ఇంకిపోయి భూజలాలు కలుషితమైపోయి అక్కడ ఉన్నటువంటి భూములు పంటలకు పనికిరాకుండా పోతాయని అక్కడ ఉన్నటువంటి పశుపక్షాదులు మరియు ప్రజలు రోగాల బారిన పడతారని చర్మ వ్యాధులు మరియు క్యాన్సర్ లాంటి రోగాలు మరియు పుట్టబోయే పిల్లలు అంగవైకల్యాలతో పుడతారని మరియు అనేక వ్యాధులువస్తాయని జనజీవనానికి ప్రమాదకరమని మండలంలోని అన్ని గ్రామాలు యురేనియం మహమ్మారికి బలి కావలసింది అని వారు అన్నారు.కప్పట్రాళ్ల ,పి.కోటకొండ, జిల్లేడు బుడకల,మాదాపురం, బంటుపల్లి, దుప్పనకుర్తి,కరివేముల మొదలగు గ్రామ ప్రజలు చేస్తున్న నిరసనలకు దేవనకొండ గ్రామ ప్రజలు పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటిస్తున్నామని వారు అన్నారు.తవ్వకాలు ఆపేంతవరకు పోరాటాలలో భాగస్వాములు అవుతావని వారు అన్నారు.

## 2వ రోజు నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్న దూసర్లపూడి

**కాకినాడ బ్యూరో నవంబర్ 05సూర్య న్యూస్** కాకినాడలో 8గ్రామాలను విలీనం పూర్తిచేసి నగర పాలక సంస్థ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని పౌరసంక్షేమ సంఘం కన్వీనర్




సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు చేప ట్టిన నిరవధిక నిరాహార దీక్ష రెండవ రోజుకు చేరింది. వీల్ చైర్ లో కూర్చుని విన్నూత్న నిరసన తెలియజేశారు. ఆరోగ్య కరమైన మని షిని అనారోగ్యంగా తయారుచేస్తే వీల్ చైర్ కి పరిమితం అయినట్టుగా ఆర్థిక పరిపుష్టితో వున్న కాకినాడ కార్పోరేషన్ కు ఆర్థిక సంఘం నిధులు లేకుండా దివ్యాంగస్థితికి తీసుకువచ్చారని నిరసన ప్రకటించారు. నగరానికి వచ్చిన జిల్లా ఇన్చార్జ్ మున్సిపల్ శాఖా మంత్రి పి. నారాయణ నిర్వహించిన ప్రెస్ మీట్ లో వినతి పత్రం అందజేశారు. తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, వలసపాకల, వాకలపూడి, రమణయ్య పేట, స్వామి నగరం, టీచర్స్ కోలనీ లకు చెందిన పలు సంఘాల నాయకులు వివిధ జాతీయ ప్రాంతీయ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాజీ సర్పంచ్ లు మాజీ సభ్యులు మాజీ ఎం పి టి సి లు వామపక్ష పార్టీల నాయకులు కార్మిక శ్రేణులు దీక్షా శిబిరానికి వచ్చి సంపూర్ణమద్దతు ప్రకటించారు. బుధవారం ఉదయం 11గంటలకు దీక్షా శిబిరం వద్ద సమావేశమై జిల్లా కలెక్టర్ ను కలవాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి డిప్యూటీ ముఖ్యమంత్రి లను కలవడానికి విలీన గ్రామాల సాధన సమితి కి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం వహించే చర్యలను జిల్లా కలెక్ట రేట్ ప్రకటించాలని సిటీ ఎమ్మెల్యే రూరల్ ఎమ్మెల్యే ఎంపీ జవాబుదారీ ప్రకటన చేయాలని తీర్మానం చేసారు. ప్రభుత్వం ప్రకటన చేసే వరకు తాను చేపట్టిన ప్రజాహిత నిరవధిక నిరాహార దీక్ష కొనసాగుతుందని రమణరాజు పేర్కొన్నారు.

## అనంతపురం జిల్లాలో అన్ని మండలాలని కరువు మండలాలుగా ప్రకటించాలి

**ప్రభుత్వమేక్రాప్ ఇన్సూరెన్స్ కట్టాలి..ఎకరాకు 50 వేల నష్టపరిహారం చెల్లించాలి**

**వైఎస్సార్సీపీ ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి**

**గుంతకల్లు/గుత్తి నవంబర్ 05 సూర్య న్యూస్ :** గుత్తి మండలం నెమతాబాద్ వద్ద వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు



వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని 63 మండలాలను కరువుమండలాలుగా ప్రకటించాలని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 8 మండలాలను మాత్రమే ప్రకటించి చేతులు దులుపుకుంది అన్నారు. ప్రతిసారి ప్రభుత్వమే చెల్లిస్తున్న క్రాప్ ఇన్సూరెన్స్ ని కూటమి ప్రభుత్వం చెల్లించకుండా రైతుల పొట్టకొట్టిందన్నారు. ఈ సంవత్సరం అనంతపురం జిల్లా అంతటా కొన్ని మండలాల్లో అతివృష్టి కొన్ని మండలాల్లో అనావృష్టి వల్ల పంటలన్ని తుడిచిపెట్టుకొని పోయాయి. కనుక ప్రభుత్వం ఎకరాకు 50 వేల నష్టపరిహారం చెల్లించాలి అన్నారు. అలానే ప్రతిసంవత్సరం రైతులకు ఇస్తానన్న 20,000 రూ రైతుబరోసా నిధులని వెంటనే రైతులకి ఇవ్వాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఆరునెలలు అవుతున్నా ఇంతవరకు రైతులకు ఎటువంటి సహాయం అందలేదన్నారు. దేశంలో ఎప్పుడు కరువుతో ఉండే అనంతపురం జిల్లా రైతులను ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు రామరంగారెడ్డి, గోపాల్ రెడ్డి ,జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి అభివృద్ధికి నిధులు కేటాయించాలి- సిపిఎం

**రాయదుర్గం నవంబర్ 05 సూర్య న్యూస్** జిల్లాలో సాగునీటి వనరుల అభివృద్ధికి తుంగభద్ర ఎగువ కాలువ ఆధునికరణ పనులు పూర్తి చేయడానికి కాలువ క్యూసెక్కుల సామర్థ్యంతో



వెడల్పు చేయడానికి రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలని సీపీఎం జిల్లాకమిటీ సభ్యులు మల్లికార్జున తెలిపారు. మంగళ వారం రాయదుర్గం పట్టణంలోని సిపిఎం కమిటీ సభ్యులు కలిసి ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులను కలిచేందుకు వెళ్ళగా ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో పిఏ సురేష్ కు సమస్యలతో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మల్లికార్జున మాట్లాడుతూ. తుంగభద్ర డ్యామ్ కు కొత్త గేట్లు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరపాలని కోరారు. పంట కాలువల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని ఉంతకల్లు జలసాయ ధర్మానికి అవసరమైన నిధులను కేటాయించి పూర్తి చేయాలని నీటి ప్రాజెక్టుకు జీడిపల్లి నుంచి మొదలుపెట్టిన ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలని నీటి ప్రాజెక్టు ఆయకట్టతోపాటు కళ్యాణ్ దుర్గం రాయదుర్గం నియోజకవర్గం ఆదనంగా సాగునీరు అందిస్తూ పరిసర గ్రామాలకు తాగునీరు అందించడానికి తోడ్పడే ఎత్తిపోతల. పనులను వెంటనే చేపట్టాలని రైతు సామూహిక బిందు సేద్య పథకాలను పూర్తిచేయాలని చెరువులు కుంటలను నీటిపారుదల కాలువలతో అనుసంధానం చెయ్యాలని చెరువులను మారుమతులకు ప్రణాళిక ప్రకటించి అందుకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఉమ్మడి జిల్లాల్లో తాగునీటి పథకాల సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా ఈ పథకాలను పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే విజ్ఞప్తి జిల్లాల్లో నీటి వనరుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అందుకు అవసరమైన నిధులను రానన్న రాష్ట్ర బడ్జెట్లో కేటాయించినట్లు ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎన్ నాగరాజు కమిటీ సభ్యులు మధు తిమ్మరాజు, రమేష్, హనుమంతు, అంజి, తిప్పేస్వామి నాయకుల రామంజి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగల చావితికి శ్రేష్టమైన పూజలు

**ఇందుకూరుపేట నవంబర్ 05 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం ఇందుకూరుపేట మండలం లో ఆంజనేయ స్వామి పూజారి గిరిధర్ స్వామి మాట్లాడుతూ




శేషమైన మన ఆరాధ్య మైన అనాదిగా వస్తున్న నాగల చవితి సందర్భం గా నాగులమ్మ పుట్టకు పూజా కార్యక్రమాలు అటహాసంగా జరిగాయి అనంతరం చుట్టుపక్కల నుంచి భక్తులు వచ్చి పుట్ట చుట్టూ దారంతో అలంకరించి పాలు పోసి సజ్జప్రసాదాలతో పిండి దీపాలతో వెలిగించి రెండు రోజులు పాటు ఉపవాసం గా ఉండి తమ మొక్కులను తీర్చుకున్నారు.ఈ సందర్భంగా నాగుల చవితి వేడుకల గురించి స్వామి ఈ కార్యక్రమంలో సత్య కృష్ణ స్వామి, మురళీకృష్ణ స్వామి మాట్లాడారు.

# రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## 10 లక్షల కోట్లు జగన్ ఖజానాను ఖాళీ చేశాడు

**కాకినాడ బ్యూరో నవంబర్ 05 సూర్య న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధికి ఎటువంటి ప్రణాళిక లేకుండా అప్పటి సీఎం జగన్ 10 లక్షల కోట్ల రూపాయలను అప్పు చేసి దానిని దుర్వినియోగం చేశాడని రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఇంచార్జీ మంత్రి మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. అన్ని వ్యవస్థలకు చెందిన నిధులను దుర్వినియోగ పరిచి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడంటూ అప్పటి సీఎం జగన్ పైన విమర్శలు చేశారు. కూటమి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి నారాయణ సూచించారు. కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో మంగళ వారం నారాయణ మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ఇంతకు ముందు ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించామన్నారు. మూడు పార్టీల అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను బలపరచి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ఖజానా గత సీఎం జగన్ ఖాళీ చేయడమే కాకుండా విచ్చలవిడిగా అప్పులు చేసి దేనికి ఖర్చు పెట్టారో లెక్కలు లేవన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని శాఖలను నిర్వీర్యం చేసిందన్నారు. ఎంతో అనుభవం ఉన్న



చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దీనికి కొంత సమయం పడుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాబోయే రోజుల్లో యువతకు ఉపాధి కల్పన కొరకు మరిన్ని పరిశ్రమలు రాష్ట్రానికి రానున్నాయన్నారు.గత ఐదేళ్లుగా అమరావతిని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. అమరావతి రాజధానిగా ప్రపంచ స్థాయిలో నిలిపేందుకు చర్యలు చేపట్టామన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా నారాయణ మొదటిసారి కాకినాడ వచ్చిన నారాయణకు కూటమి పార్టీల నేతలు ఘన స్వాగతం పలికారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి మూడు పార్టీల నాయకులతో కలిసి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, పంతం నానాజీ, వరుపుల సత్య ప్రభ, ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్, కూటమి నేతలు తుమ్మల బాబు, వాసిరెడ్డి ఏసుదాసు, బోళ్ల కృష్ణ మోహన్, పార్టీ నేతలు వున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. జిల్లాలో పార్టీల పరిస్థితి, కూటమి నేతల మధ్య సమన్వయం, ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశంలో చర్చించారు. జిల్లాలో ఎన్నికల కోడ్ ఉండటంతో అధికారిక కార్యక్రమాలు కాకుండా కేవలం పార్టీ కార్యక్రమాలకే తన పర్యటనను మంత్రి పొంగూరు నారాయణ పరిమితం చేసుకున్నారు.

సూర్య
బుధవారం 06 నవంబర్, 2024

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు

# నమోదు చేసుకోండి

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న తంబల్లపల్లి రమాదేవి**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 05 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా పట్టభద్రులంతా త్వరపడి ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని నందిగామ నియోజకవర్గ




జనసేన పార్టీ సమన్వయకర్త తంబల్లపల్లి రమాదేవి పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు కంచికచర్ల నెహ్రూ సెంటర్ లో గల జనసేన కార్యాలయంలో జనసేన పార్టీ సమన్వయకర్త తంబల్లపల్లి రమాదేవి ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు కోసం దరఖాస్తు ఈ నెల నవంబర్ 6 తేదీ చివరి తేదీ అని తెలియజేశారు. ఓటు నమోదు చేసుకునే పట్టభద్రులు 2021 నవంబర్ 1 లోపు డిగ్రీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలని, ప్రతి ఒక్కరు నూతనంగా ఓటు నమోదు చేసుకోవాలని పాత ఓటు చెల్లదన్నారు. తగు ధ్రువీకరణ పత్రాలతో ఫారం 18 సమర్పించాలని ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ లలో ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాలో పట్టుభద్రల అభ్యర్థిగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం బలపర్చిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటి చేస్తున్నారని జనసేన పార్టీ కుటుంబ సభ్యులు అంతా ఆయన ఘన విజయానికి కృషి చేయాలని జనసైన్యకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు,నాయిని సతీష్ కొమ్మ నరేష్ బండారుపల్లి సత్యనారాయణ దేవిరెడ్డి శ్రీనివాసరావు కంభంపాటి రమాదేవి ముత్యాల రోజారమణి,నాగలక్ష్మి తిరుమలరావు దేవేంద్ర వేణు ఓంకారు, నరసింహ పద్మారావు ప్రభాకర్ బత్తుల కృష్ణ గోపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలపై...

# దరఖాస్తుల స్వీకరణ

**విడవలూరు నవంబర్ 05 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం చౌక చర్ల గ్రామంలో గ్రామ సభజరిగింది. ఈ గ్రామ సభలోభూ






హక్కు దారుల నుండి వచ్చిన పిర్యాదులపై విచారణ జరిపి తగిన చర్య లు తీసుకొంటామని వి డ వలూరుమండలం ఇంచార్జి తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి అన్నారు. మంగళవారం చౌక చర్ల గ్రామంలో రీ సర్వే గ్రామ సభజరిగింది. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రెవిన్యూ పరమైన భూ రీ సర్వే అంశాలపై పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు. గతములో సర్వేలో పొరపాట్లు జరిగింది ఉంటే వీటిని సరి చేసుందుకు ప్రభుత్వం ద్వారా ఈ గ్రామ సభలను నిర్వహించడం జరిగింది అన్నారు. ఈగ్రామ సభలో అర్జీ ఇవ్వని వారు ఉంటే రెండు రోజుల్లో విడవలూరులో 8న జరగనున్న గ్రామ సభలో అర్జీలను ఇవ్వవచ్చన్నారు. రీ సర్వేను అవసరం అయినపట్టాదారులు సకాలములో సద్వినియోగం చేసుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండలం సర్వేయర్ బాషా, సర్వేయర్ లు విజయభాస్కర్ రెవిన్యూఇన్స్పెక్టర్, వి ఆర్ ఓ శ్రీనివాసులు, స్థానిక టీడీపీ నేతలు మాజీ సర్పంచ్ సమాధి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

**ఏవో సతీష్ కుమార్**

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 05 సూర్య న్యూస్:** విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని చిన్నగొట్టిగల్లు మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సతీష్ కుమార్




అన్నారు. మంగళవారం సతీష్ కుమార్ చిన్నగొట్టిగల్లు ఎస్సీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏవో సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు మెరుగైన వసతులు కల్పించాలని వార్డెన్ వెంకటేశ్వర్లును ఆదేశించారు. మెనూ ప్రకారము నాణ్యమైన భోజనాన్ని అందివ్వాలని కోరారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన విద్యుత్ దీపాలను, బాత్రూం వసతి సౌకర్యాలను కల్పించాలన్నారు. దోమలు బెడద లేకుండా కిటికీలకు మెస్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం వార్డెన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాత హాస్టల్ భవనం సౌకర్యవంతంగా లేకపోవడంతో నూతనంగా ఏర్పాటు చేయబడిన భవనంలోకి రావాల్సి వచ్చిందన్నారు. కుర్చీలు టేబుల్ అవసరాలను తీర్చాలన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం విద్యార్థులతో ఆయన కొంతసేపు ముచ్చటించారు. విద్యతో తమ కలలను సాకారం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే మంచి భవిష్యత్తును సాధించగలరని ఆయన తెలిపారు.

## ప్రభుత్వం మారినా అధికారుల తీరుమారదా..!

**ఇప్పటికీ జాడలేని సీఎం మంత్రుల ఫొటోలు**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 05 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు పెనుగంచిప్రోలు మండలం లోని సుబ్బాయ్యగూడెం గ్రామ



సచివాలయం అధికారుల నిర్వాకం గ్రామ సచివాలయంలో మాజీ సీఎం జగన్ ఫోటోలుఇంకా వున్నాయి రాష్ట్రంలో కోటమీ ప్రభుత్వం ఏర్పడి 120 రోజులకు గడుస్తున్న గ్రామ సచివాలయంలో కపించని సీఎం చంద్రబాబు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో లు సచివాలయంలో సీఎం ఫోటో ఏర్పాటు చేయకపోవడంతో పాటుగా మాజీ నేతల ఫోటోలు ఉండడం పై టీడీపీ కార్యకర్తలు సచివాలయం అధికారులు తీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 5 నెలలు గడుస్తున్నప్పటికీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం కారణమని తెలుపుతున్న టిడిపి నేతలు గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు. సచివాలయం అధికారులు తీరు పై ఉన్నతాధికారులు స్పందించి సీఎం ఫోటోఉప సీఎం ఫోటో ఏర్పాటు చేయాలంటున్న సుబ్బయ్య గూడెం టిడిపి,జనసేన నేతలు కోరుతున్నారు.

## కూటమి ఎమ్మెల్యే కళ్ళల్లో ఆనందం చూసేందుకు మున్సిపల్ కమిషనర్ కృషి

# చిరు వ్యాపారులపై దండయాత్ర..!

**ఆక్రమణలు పేరుతో తొలగిస్తున్న వైనం..ముందస్తు సమాచారం నిల్...బలవంతపు తొలగింపులు..జీవన బ్రతుకుల పై కావలి కమిషనర్ కొరడా**

**నెల్లూరు బ్యూరో నవంబర్ 05 సూర్య న్యూస్** కుటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కావలి నియోజకవర్గంలో



ఎమ్మెల్యే కనుసైగలో కావలి మున్సిపల్ కమిషనర్ పనిచేస్తున్నారంటూ ఆరోపణలకు అర్థం పడుతుంది. కావలి పట్టణంలో గత మూడు నెలల నుండి ఆక్రమణలు తొలగింపు పేరుతో అమాయకమైన నిరుపేదలైన చిరు వ్యాపారులపై కొరడా జులిపిస్తూ వస్తున్నారు... ఇదేమని ప్రశ్నించిన కొంతమంది మీడియా వ్యక్తులపై కూడా ఆయన సమాధానం చెప్పగా మౌనం పాటించడంలో అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.. అయితే కేవలం కూటమి ఎమ్మెల్యే కళ్ళల్లో ఆనందం చూసేందుకు మున్సిపల్ కమిషనర్ ఆరాటపడుతున్నారని ఆరోపణ కూడా లేకపోలేదు... గత వైసిపి ప్రభుత్వం లో కూడా శ్రవణ్ కుమార్ పనిచేశారు. అప్పటి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మునిసిపల్ కమిషనర్ కు చెప్పిన కొన్ని పనులు కూడా చేయకుండా జాప్యం చేశారనే టాక్ పట్టణంలో వినిపిస్తుంది.. కేవలం కూటమి ఎమ్మెల్యే చెప్పారని కావలి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న దుకాణాలను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ముందస్తు



సమాచారం అందజేయకుండా వారు చిరు వ్యాపారుల అంగళ్లను అర్ధాంతరంగా తొలగించారు... చిరు వ్యాపారుల దుకాణ దారుల చేత ఏడాదికి చలానా కట్టించుకుంటూ ఎటువంటి సమాచారం అందించకుండా జెసిబి లతో తొలగించడం పై అక్కడ దుకాణ వ్యాపారులు ఎమ్మెల్యే పై మున్సిపల్ కమిషనర్ పై మండిపడ్డారు. గెలిపించుకున్నందుకు తగిన శాస్తి జరిగింది మాకు అంటూ నిప్పులు చెరిగింది ఓ మహిళ.. అనంతరం ఆ మహిళా మాట్లాడుతూ స్థానిక తాలూకా ఆఫీస్ ముందు గత 12 సంవత్సరాలుగా అంగళ్లను నిర్వహిస్తూ వ్యాపారం చేస్తున్నామని ఎటువంటి సమాచారం కానీ, నోటీసులు ఇవ్వకుండా తమకు వేరే ప్రాంతంలో స్థలము చూపించకుండా ఉన్నపలంగా జెసిబిలను తీసుకొచ్చి దౌర్జన్యంగా అంగళ్లను తొలగించడం న్యాయమేనా అని ప్రశ్నించింది.. ఇది ఎమ్మెల్యే ఆర్డర్ అని కమిషనర్ చెప్పడంతో నిర్విరిపోయారు అక్కడి దుకాణదారులు...20 నుండి 30 వేల వరకు అప్పు తీసుకొని వచ్చి పెట్టుబడి పెట్టి చిరు వ్యాపారం



చేసుకుంటే మా పైన ఇలాంటి చర్యలు తగదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లకు పడగలెత్తిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు కమిషనర్ చెప్పాలంటూ ప్రశ్నించారు. ఓట్లు వేసి కూటమి ఎమ్మెల్యేని గెలిపించడమే మేము చేసుకున్న తప్పు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై స్థానిక కూటమి ఎమ్మెల్యే వెంకటకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా అవును నేనే పగలగొట్టమన్నాను అని చెప్పడంతో బాధితులు ఒక్కసారిగా షాక్ గురైనట్లు సమాచారం...సరే చూద్దాంలే వెళ్ళండి అనే మాట వినిపించిందని బాధితులు వాపోయారు. మరో పక్క పగలు కొట్టడం ఎందుకు ఆక్రమణ తొలగించడం ఎందుకు తిరిగి నేను చెప్తాలే వెళ్ళు అని అనడం ఎందుకు అనే మాట కూడా పట్టణంలో బాధితుల మధ్యన వినిపిం చింది.. కేవలం పార్టీ కోసం పని చేస్తున్న అధికారుల తీరుపై జిల్లా ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## 2024 డిసెంబర్ 4న విజయవాడలో జరుగు ప్రజా హక్కుల సభ ను

# జయప్రదం చేయండి

**సిపిఐ(యమ్.యల్) లిబరేషన్ పిలుపు**

**కర్నూలు నవంబర్ 05సూర్య న్యూస్ :** మతతత్వ రాజకీయాలు చేస్తున్న ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వాన్ని నిలదీయండి గత ఎన్నికలలో ఎన్.డి.ఏ కూటమి ఇచ్చిన హామీలను



అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2024 డిసెంబర్ 4 న సిపిఐ (యం.వ్ం. యంల్) లిబరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగు "ప్రజా హక్కుల సభ"ను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ కర్నూల్ నగరంలోని సంక్షేమ భవన్ ఆవరణంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.నాగరాజు, జిల్లా కన్వీనర్ మునుస్వామి జిల్లా నాయకులు రవిరాజు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్.డి.ఏ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి మతతత్వ రాజకీయాలను కొనసాగిస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రాధాన్యత పేరుతో ఆర్.ఎస్.ఎస్ సభ్యుల్ని కీలకమైన ఉన్నత పదవుల్లో నింపడానికి ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. దేశంలో ఉన్నత చదువులు చదివిన యువతతో ప్రభుత్వరంగ సంస్థలలో వున్న ఖాళీలను భర్తీ చేసి, నిరుద్యోగాన్ని నిర్మూలించవలసిన ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తూ నిరుద్యోగాన్ని పెంచిపోసిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన "సూపర్ సిక్స్" లాంటి హామీలను, రోడ్లు, ఇతర మౌలిక అవసరాలను తీర్చకుండ, ప్రజల దృష్టిని మళ్లించడానికి తిరుపతి లడ్డు, సనాతన ధర్మం అని మతతత్వ రాజకీయాలను సృష్టించిందని విమర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతతత్వ రాజకీయాలకు నిరసనగా భారత రాజ్యాంగం కల్పించిన ప్రజల హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 4న విజయవాడలో జరుగు "ప్రజా హక్కుల సభ"లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో నిత్యావసర వస్తువులతో పాటు నిర్మాణ రంగ మెటీరియల్ కూడ విపరీతంగా పెరిగి పోవడంతో సామాన్యులు సొంత ఇంటిని నిర్మించుకునే స్థాయిలో లేరని, ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలం కేటాయించి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, కొత్తగా పెళ్ళైన ప్రతి కుటుంబానికి జాబ్ కార్డులు ఇవ్వాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద రోజులు పూర్తిగా పని కల్పించాలని, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని, 18 సంవత్సరాల దాటిన ప్రతి మహిళకు 1500 రూపాయలు ఇవ్వాలని, గ్యాస్ ఏజెన్సీల గోడౌన్ల వద్దే డబ్బులు చెల్లించకుండానే ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల పరిష్కారానికై, భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగం కల్పించిన ప్రజా హక్కులను కాపాడుకొనుటకై 2024 డిసెంబర్ 4న రాష్ట్ర రాజధాని విజయవాడలో జరుగు "ప్రజా హక్కుల సభ"లో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం "ప్రజా హక్కుల సభ" కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్. నాగార్జున, రంగస్వామి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోట్ల ఆస్తి కాపాడుకునేందుకే

# బిజెపి కండువా..!

**ఉనికి కోసం పార్టీలు మార్చుతున్న అక్రమదారులు...కావలి కమలంకు భారీ ప్యాకేజీ..!**

**నెల్లూరు నవంబర్ 05 సూర్య న్యూస్** రాజకీయం అంటే పదవులు కాపాడుకోవడం ఆస్తులు కాపాడుకోవడం అనే నానుడి ఒకప్పుడు అయితే దానికి ఏ మాత్రం తీసిపోము అనే విధంగా



నేటి రాజకీయాలు ఉండడం ప్రజల మనుగడని శాసిస్తున్నాయి ...సేవ చేయడానికి రాజకీయాల్లోకి వస్తున్నామంటూ ఎన్నికల ముందు ఎన్నో ప్రగల్బాలు పలికే నాయకులు గెలిచిన తర్వాత ప్రజల సేవ దేవుడు ఎరుక.. కానీ తమ సొంత ఆస్తులను కాపాడుకోవడానికి ఎన్నో కుయుక్తులు పడుతూ ఉంటారట... మొదట బీజం వేసిన పార్టీలు కాదనుకొని ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ లో ఊసరవెల్లిలా రంగులు మార్చుకుంటూ తమ ఉనికిని కాపాడుకుంటూ అక్రమదారులకు అడ్డంగా మారిపోతున్నాయి... జిల్లాలో ఇలాంటి అక్రమ దారులు లకు నోటీసులు అందిన ఎడల ఎంతో కొంత పార్టీకి సమర్పించుకోవడం. ఆ పార్టీ కండువా కప్పుకోవడం, ఐదేళ్ల తర్వాత మళ్లీ మరో పార్టీలో పార్టీకండువా కప్పుకోవడం షరామాలు అయిపోయింది... ఈ క్రమంలో నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం లో సీనియర్ నాయకులు కోట్లకు పడగెత్తిన నాయకులు మొదటిలో తెలుగు దేశం.. ఆ తర్వాత కాంగ్రెస్ లో ప్రయాణం చేసి, మళ్లీ టిడిపిలో ఉండి తర్వాత వైసీపీలో ఒక స్థానం తెచ్చుకున్న అనంతరం తమ ఆస్తులను కాపాడుకోవడం కోసమే బిజెపి కండువా కప్పుకున్నారని ప్రచారం ఉంది... కావలి నియోజకవర్గంలో ఆ నాయకుడు కావలి బిజెపిలో చేరడం ఒక హాట్ టాపిక్ గా మారింది... కావలి పట్టణంలో కోట్లకు పరిగెత్తిన వాళ్లలో ఏళ్ళ మీద లెక్కపెడితే ఆరో స్థానంలో ఈ వ్యక్తి ఉండడం విశేషం.. ఈ మేరకు ఈ నాయకుడు పార్టీకి ఎంతవరకు సహాయ సహకారాలు అందిస్తారన్నది పక్కన పెడితే, ఈ నేతను లక్ష్యంగా పెట్టుకున్న తెలుగు దేశం నేత నుంచి బిజెపి నేతలు ఏ మేరకు అన్నది చర్చ...ఈ నేత చేరికతో కొందరు బిజెపి నేతలు ఖుషి గా ఉన్నారని తెలుస్తోంది.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన దేవరకొండ ఉమా శంకర్

**గోరంట్ల నవంబర్ 05 సూర్య న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్ టి ఎస్ సి బిజినెస్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గా అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ కి దేవరకొండ ఉమాశంకర్ కృతజ్ఞతలు తెలిపారు , అలాగే అప్పగించిన బాధ్యతను మరింత బాధ్యతగా పనిచేస్తానని తెలియజేస్తూ మరొకసారి మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు, ముఖ్యంగా గ్రామాలలో ఎస్సీ ఎస్టీ కాలనీలు తండాలలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ మరియు చట్టాలను అవగాహన కల్పించి వారికి న్యాయం చేకూర్చే విధంగా



సివిల్ రైట్స్ ప్రోగ్రాంలో నిర్వహించాలని ఎస్టీ ఎస్సీ వాళ్లకు స్పెషల్ గ్రీవెన్స్3 నెలలకి, ఒకసారి జరపవలసిందిగా కలెక్టర్ ని దేవరకొండ ఉమాశంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి నెంబర్ దేవరకొండ ఉమాశంకర్,శ్రీనివాస్ నాయక్,ఆరుద్ర, శ్రీనివాస్, వీరనారాయణ,గంగులయ్య, రామాంజనేయులు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే సమస్యల లో చిక్కుకుపోయిన తాసిల్దార్ శ్రీనాథ్..!

**భూ సమస్యలతో అల్లాడిపోతున్న సామాన్య ప్రజలు..!..రైతన్నలకు సమాధానం చెప్పలేక రెవెన్యూ అధికారులు..!**

**పెద్దకడబూర్ నవంబర్ 05 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయానికి విచ్చేసిన తాసిల్దార్ కు మండలంలో పలు సమస్యలు స్వాగతంగా మారింది. మండలంలో భూ సమస్యలతో సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారు అలాగే మరెన్నో భూ సమస్యలతో అన్నదమ్ముల విభేదాల కొట్టు మిట్లు ఆడుతూ కోర్టు చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా నష్టపోతూ రైతులు ఎందరో ఉన్నారని చెప్పుకోవచ్చు అందులో భాగంగా మండలంలో పలు గ్రామాలు భూ సమస్యలు రీ సర్వే ద్వారా గత ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తాం అనే విధంగా చేసింది. కానీ ఇప్పటివరకు రీ సర్వే ద్వారా రైతులకు ఇటువంటి న్యాయం జరిగిన రోజే లేదు అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తిత్వం చేస్తున్నారు. పొద్దస్తమానం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ చెప్పులు అరిగిపోతున్నాయి తప్ప పనులు మాత్రం పరిష్కరించారని మంగళవారం ప్రభుత్వం నందు రి సర్వేలో జరిగిన



తపదాలను సవారిస్తామని గ్రామ ప్రజలకు డప్పు సౌండ్ తో పలు రైతులందరికీ ఆశ పెడుతూ ఆశగా మిగిలిపోతుందని రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నార్ అంటూ గ్రామ ప్రజలు ఎవరికి వారే మాట్లాడుకుంటున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికీ భూ సర్వే రెండో విడుతుగా మారిందని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఈసారైనా విచ్చేసిన తాసిల్దార్ శ్రీనాథ్ పనులు పరిష్కరిస్తాడా లేదా ప్రజలను తిప్పుతూ ప్రజలను మానసికంగా బాధ పెడుతూ కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటారో మరి వేచి చూడాల్సిందే..

# సచివాలయం కు ఫ్యాన్ వితరణ

**కావలి నవంబర్ 05 సూర్య న్యూస్** కావలి పట్టణ 3,4 వార్డుల నూతన సచివాలయంకు సిబ్బంది సందర్శకుల సౌకర్యార్థం ఫ్యాన్ ను వార్డు దేశం ఇన్చార్జి లు మద్దూరి కృష్ణ, సోమిశెట్టి ఉమా మహేశ్వర రావు, నాగసూరి సురేష్ లు అందచేశారు. గతంలో ఉన్న సచివాలయం రెండు వార్డులకు సమంగా లేదనే ఆలోచనతో పుచ్చలపల్లి వారి వీధిలో రామమందిరం వద్ద ఏర్పాటు చేయాలని యమ్ యల్ ఎ క్రిష్ణా రెడ్డి కి తెలుపగా ఆయన ఆదేశాల తో సచివాలయం కొత్త చిరునామా లో చేరిందని తెలిపారు. రెండు వార్డుల ప్రజలు తమ సమస్యలు ఈ సచివాలయంలోకి వచ్చి పరిష్కరించుకోవాలని ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తీసుకు రావాలని తెలుగు దేశం వార్డు బాధ్యులు మద్దూరి కృష్ణ, సోమిశెట్టి ఉమా మహేశ్వర రావు, నాగసూరి సురేష్ లు తెలిపారు. ప్రజలను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా వారి సమస్యలకు పరిష్కారం చూపాలని సచివాలయ సిబ్బంది ని వారు కోరారు.



# ఈనెల 11న ఐటిఐలో అప్రెంటిస్ మేళా

**ప్రిన్సిపల్ బడుగు ప్రభాకర్**



**మణుగూరు నవంబర్ 05 సూర్య న్యూస్:** ఈనెల 11న మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళ నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటిఐ జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ఐటిఐ పూర్తి చేసుకున్న యువతి యువకుల కోసం నిర్వహిస్తున్న అప్రెంటిస్ మేళాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ అప్రెంటిస్ మేళా కోసం హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కంపెనీలు హాజరు కానున్నట్లు తెలిపారు. ఐటిఐ పూర్తి చేసి అప్రెంటిస్ చేయని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అత్యాచారం జరగలేదు

**జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు**


**చిన్నగొట్టిగల్లు నవంబర్ 05సూర్య న్యూస్** బాలికపై అత్యాచారం జరిగినట్లు టెస్ట్లోనూ నిర్ధారణ కాలేదని తిరుపతి జిల్లాఎస్పీ ఎల్.సుబ్బరాయుడు స్పష్టం చేశారు. మంగళ




వారం ఎర్రావారిపాలెం మండలం యల్లమంద సంఘటన పై ఎస్పీ సుబ్బారాయుడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ బాలిక తల్లిదండ్రులు, పోలీసులు ఎవరూ చెప్పకముందే అత్యాచారం జరిగిందని మీడియాలో అసత్య వార్తలు రాయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా పోలీసులు, బాలిక తల్లిదండ్రుల సమక్షంలో విచారణ చేపట్టామన్నారు.మైనర్ బాలిక విషయంలో మీడియా, రాజకీయ నాయకులు ఇలా లేనిపోని విషయాలను ప్రచారం చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలా దుష్ప్రచారం చేసే వాళ్లపైనా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అన్నారు. బాలికపై అత్యాచారం జరగలేదు: బాలిక తండ్రి మీడియా, రాజకీయ నాయకుల అత్యుత్సాహంపై బాలిక బంధువులు మండిపడ్డారు.బాలిక స్కూల్ నుంచి వస్తుంటే ఇద్దరు యువకులు అడ్డగించారని ప్రేమించాలంటూ గొడవకు దిగారని ఈ క్రమంలో బాలికకు గాయాలయ్యాయని తెలిపారు.అత్యాచారం జరగకపోయినా జరిగినట్లు ప్రచారం చేసి తమ పరువు తీయవద్దని కోరారు.

# కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం ను పరిశీలించిన ఆర్డీఓ వంశీకృష్ణ

**కావలి నవంబర్ 05 సూర్య న్యూస్** కావలి ఆర్డీఓ వంశీకృష్ణ మంగళవారం రెడ్ క్రాస్ రక్తకేంద్రాన్ని పరిశీలించారు. రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్





రక్తకేంద్రంలో నిర్వహించే రక్తపరీక్షలు, వివిధ ఆధునిక యంత్రసామాగ్రిని ఆర్డీఓకు వివరించారు. గత 8 సంవత్సరాలుగా కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం, రక్తసేకరణలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. పలు మహా నగరాలలో సైతం లేని కాంపోనెంట్ బ్లాక్ ను తమ రక్తకేంద్రంలో పట్టణ దాతలు, జిల్లా రెడ్ క్రాస్ సహకారంతో సమకూర్చుకున్నామని డాక్టర్ రవికుమార్ ఆర్డీఓకు వివరించారు. ఈ సందర్భంగా మొదటిసారి రెడ్ క్రాస్ కు విచ్చేసిన ఆర్డీఓ వంశీకృష్ణ ను రెడ్ క్రాస్ సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బాధ్యులు రవిప్రకాష్, కలికి శ్రీహరి రెడ్డి, హరినారప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటుకున్న కొర్రపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు

**బుక్కరాయసముద్రం నవంబర్ 05 సూర్య న్యూస్** మండల పరిధిలోని కొర్రపాడు ఉన్నత పాఠశాలకు చెందిన యశ్వంత్ ధనుష్ విద్యార్థులు పాఠశాల క్రీడా సమాఖ్య



ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో శ్రీకాకుళంలోజరిగిన ఉషు క్రీడా పోటీలలో రజతం మరియు కాంస్యంపతకాలు సాధించిన సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ నారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు నిరంజన్ రెడ్డి, తిప్పేస్వామి మరియు పాఠశాల సిబ్బంది, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు సన్మానించి భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనీ ఆశీస్సులు అందించారు.


# ప్రభుత్వ చేతకానితనాన్ని పవన్ కళ్యాణ్ అంగీకరించారు

**మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి**

**ఐదు నెలలు 100 మంది మంది అమ్మాయిలు మాన ప్రాణాలు కోల్పోయారు**

**కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది ..ప్రభుత్వం వెంటనే రాజీనామాలు చేయాలి**


**ప్రొద్దుటూరు నవంబర్ 05 సూర్య న్యూస్** శాంతి, భద్రతలను కాపాడడంలో మహిళలకు రక్షణ కల్పించడంలో తమ ప్రభుత్వం వైఫల్యంచెందిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బహిరంగా అంగీకరించారని, కాబట్టి ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పో రెడ్డి నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు నెలలు నుంచి ప్రజా కంటక విధానాలతో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని శాంతి భద్రతల పరిస్థితులు విషయంలో పూర్తిగా కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన అన్నారు. సంక్షేమం లేదు అభివృద్ధి లేదు కనీసం మహిళలకు రక్షణ కూడా కల్పించలేని దుస్థితిలోకి కూటమి ప్రభుత్వం దిగజారిందని అయినా తెలుగుదేశం,బిజెపి ,జనసేన నాయకులకు మాత్రం దున్నపోతుపై వాన కురిసినట్లుగా ఉండిపోయారని ఆయన వ్యాఖ్యానించారు. పాఠశాలకు వెళ్లి వస్తుండగా ఇద్దరు దుర్మార్గులు మైనర్ బాలికను పొదల్లోకి లాక్కెళ్ళి అత్యాచారం చేస్తే ఆ కన్న తండ్రి గుండె బద్దలు కాదా అని ప్రశ్నించారు. నేను ఒక మాజీ శాసనసభ్యుడుగా కాకుండా.. వైయస్సార్ పార్టీ రాష్ట్ర ప్రతినిధిగా కాకుండా ఇద్దరు ఆడబిడ్డలను కన్న తండ్రిగా ఈ వ్యాఖ్యలు చేస్తున్నానన్నారు. పోలీసులకు స్వేచ్ఛనిస్తే ఇలాంటి దుష్ట చర్యలు జరగవు అన్నారు. ఏ మాత్రం సిగ్గు శరం లేకుండా హోం మంత్రి అనిత మరో మంత్రి నారాయణ తమను పవన్ కళ్యాణ్ విమర్శించలేదని మరింత బాగా పనిచేసేలా ప్రోత్సహించారని చెప్పుకోవడం



హాస్యాస్పదమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో హోం మంత్రిని అవుతానని జాగ్రత్తగా పని చేయాలని పవన్ కళ్యాణ్ హెచ్చరించడం ఆమెకు ప్రోత్సహించడం లా కనిపించడం దారుణం అన్నారు. నీ పదవిని రాజీనామా చేయి నేను నీ పదవిలోకి వచ్చి అరాచక శక్తుల తాట తీస్తానని పవన్ కళ్యాణ్ అనడం ఆమె నిర్వహిస్తున్న శాఖపై ఆమెకు నియంత్రణ లేదని హెచ్చరించడం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికే కేవలం ఐదు నెలల కాలంలో వందమందికి పైగా మహిళలు అత్యాచారం, హత్యలకు గురికాబడ్డారని ఆయన ఆరోపించారు. అయినా పాలకులు మాత్రం నిశ్చ లంగా ఉండిపోయారని పోలీసులకు పూర్తిస్థాయి స్వేచ్ఛనిచ్చి పనిచేస్తే ఇటువంటివి అరికట్టబడతాయని అన్నారు. కనీసం మహిళలకు రక్షణ కల్పించలేని స్థితి ఈ ప్రభుత్వా నిది అన్నారు. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి స్వయంగా ఒప్పుకోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు .గుట్కా మట్కా గేమ్ ఇలాంటివి సమాజాన్ని ఒకవైపు పీడిస్తున్నాయన్నారు. సంక్షేమం అనేది కనుచూపుమేరలో లేదన్నారు. మహిళలకు 1500 రూపాయల వేతనం, నిరుద్యోగ భృతి, ఫీజు రియంబర్స్మెంట్, మహిళలకు ఉచిత ప్రయాణం ఇలాంటి అనేక సంక్షేమ పథకాలను అబద్ధాల రూపేనా ప్రచారం చేసుకుని అధికారంలోకి వచ్చి ఏ మాత్రం సిగ్గు శరం లేకుండా పాలిస్తున్నాడన్నారు.వెంటనే కూటమి ప్రభుత్వం దిగిపోవాలని అన్నారు. ప్రజా సంక్షేమం పక్కనపెట్టి వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం పనిగా పెట్టుకున్నారు అన్నారు. తానేదో విజన్ ఉన్న నాయకులనీ ప్రచారం చేసుకోవడానికి తప్ప చంద్రబాబు కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం దృష్ట్యా చేస్తున్న పనులేవీ లేవు అన్నారు. తక్షణం ప్రభుత్వం రాజీనామా చేయాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి నుంచి ఏ ఒక్క ఆడబిడ్డ పైన ఏ సంఘటన జరిగిన ప్రొద్దుటూరు వేదికగా ఉద్యమం మొదలు పెడతానన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్స్, లావణ్య, వరికూటి ఓబుల్ రెడ్డి, కాకర్ల నాగ శేషారెడ్డి, మన్యం సత్యం, పాతకోట వంశీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ సెన్సెస్ సర్వేను అధికారులు నాయకుల సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మార్వో విద్యాపతి

**గోపాలపురం నవంబర్ 05 సూర్యన్యూస్** మండలంలో 15 సం, 59 సంవత్సరాలు వయసు కలిగిన స్కిల్ సెన్సెస్ సర్వే ను అధికారులు నాయకుల సమన్వయంతో



పనిచేయాలి అని ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం మండల పరిషత్ సమావేశపహాలు లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయం సిబ్బందికి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తాసిల్దార్ సిహెచ్ విద్య పతి మాట్లాడుతూ రానున్న రోజుల్లో నిర్వహించనున్న స్కిల్ సెన్సెస్ సర్వే కార్యక్రమం పై శిక్షణా కార్యక్రమం లో అధికారులు అంకితభావంతో పనిచేయాలని,గ్రామ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహసీల్దారు స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు నాయకుల సమన్వయంతో సర్వేను పూర్తి చేసుకోవాలని సూచించారు.స్కిల్ సెన్సెస్ నందు 18 గ్రామ పంచాయతీలలో ఉన్నటువంటి 15 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు పురుషులు , మహిళలకు సర్వే నిర్వహించడం జరుగుతుంది, వారి యొక్క వివరాలను యాప్ నందు సచివాలయం సిబ్బంది ద్వారా నమోదు చేయడం జరుగుతుంది అని సూచించారు. కావున అందరూ సద్వినియోగం చేసుకోవాలని,మండల తాసిల్దార్ విద్యాపతి,ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు, సర్పంచ్



**విడవలూరు నవంబర్ 05 సూర్య న్యూస్** కొవ్వూరు నియోజకవర్గం విడవలూరు మండలం చౌకచెర్ల గ్రామం చిన్న హరిజనవాడ లో ఇంతకుముందు బావి బూడిపోయి చాలా ఇబ్బందులు పడుతున్నాము ఈ ఎమ్మెల్యే వచ్చిన తర్వాత ఒక మాట చెప్తే మాట చెప్పంగానే స్పందించి బావి పూడిక తీసినందుకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఈ బావి పూడిక తీయడం వల్ల మాకు చాలా అందంగా ఉందని ఎమ్మెల్యే రావటం మా పూర్వజన సుకృతం అని గ్రామస్తులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద్, బిజెపి నాయకులు కోటారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ ను వేదిస్తున్న సంచివాలయం ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలి

**ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ కమల డిమాండ్**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 05 సూర్య న్యూస్** నందిగామ నియోజకవర్గం మండలం లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మధ్యాహ్నం ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎ.కమల మాట్లాడుతూ లింగాలపాడు పీహెచ్సీ పరిధిలో అంబారుపేట వెల్నెడ్ సెంటర్లో వనజ నాగమణి అనే ఆశ వర్కర్లు గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని ఐదు సంవత్సరాల నుండి అంబారుపేట ఏఎన్ఎం గారైన ఎస్ విజయ్ కుమారి ఆశా వర్కర్లను వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు.ఈ సమస్యపై అనేకసార్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ దృష్టికి జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లారని అయినా సమస్య పరిష్కారం కాలేదని కంతతూర్పు చర్యగా ప్రాథమిక విచారణ జరిపి చేతులు దులుపుకోవడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా కమిటీ వెంటనే ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు చేసి పూర్తి విచారణ జరిపి సంబంధిత ఏఎన్ఎం గారిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. లేనిపక్షంలో అక్టోబర్ 18 వ తేదీ తర్వాత ఏ రోజు నిండు అయినా లింగాలపాడు పీఏసీ పరిధిలోని ఆశలు తమ విధులను బహిష్కరించి ఆందోళన చేస్తారని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రాతపూర్వక హామీల్లో భాగంగా ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని. రిటైర్మెంట్ బెనిఫిట్స్ మెడికల్ మేటర్నిటీ సెలవులు సాధారణ సెలవులు రికార్డులు నాణ్యమైన ఫోన్లు సిములు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని. వయోపరిమితి పెంచాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం. నవంబర్ 18 వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కటారపు,గోపాల్ మరియు సిఐటియు నాయకులు కోరి వెంకటేశ్వరరావు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు వనజ, తిరుమల దేవి, నాగమణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# కార్పెంటర్ల వద్ద టేకు కలప స్వాధీనం

**చర్ల నవంబర్ 05 సూర్య న్యూస్ :** మండలంలోని కార్పెంటర్లు పర్మిట్ టేకు కలప పేరుతో అడవుల నుండి అక్రమంగా తీసుకు వచ్చి ఫర్నీచర్ తయారు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం కార్పెంటర్ల స్థావరాలపై చర్ల అటవీశాఖ రేంజ్ అదికారి గగులోత్ ద్వాలియా ఆద్వర్యంలో సిబ్బంది ఆర్ కొత్తగూడెం, సత్యనారాయణపురం, కొత్తపల్లి గ్రామాలలోని కార్పెంటర్ల కారా?నాలపై దాడులు నిర్వహించి భారీగా




టేకు కలపను స్వాదీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న కలప విలువ రూ. 1,15,000 ఉంటుంది. స్వాదీనం చేసుకున్న టేకు దిమ్మెలను చర్ల అటవీశాఖ కార్యాలయంకు తరలించారు.ఈ దాడులతో తేగడ సెక్షన్ డిఆర్వో కృష్ణ, చర్ల డి ఆర్ వో హచ్చ్యా, ఎఫ్ ఎస్ వో లు బాలకృష్ణ, జైసింగ్, ఎఫ్ బి వో లు, బేస్ క్యాంప్ సిబ్బందిపాల్గొన్నారు

# గుంతల లేని ఆంధ్రప్రదేశ్ నిర్మించడమే..కూటమి ప్రభుత్వ ధ్యేయం

**గత వైసిపి ఒక గుంత కూడా పూడ్చలేదు..ఎమ్మిగనూరు నుంచి కర్నూల్ బళ్లారి నేషనల్ హైవే కు తొలి అడుగు**

**వైసిపి 11 మంది క్రికెట్ టీం ఉంది.. రానున్న రోజుల్లో షటిల్ టీ అవుతుంది...వైసిపి విష ప్రచారాలతో జాగ్రత్తగా ఉండాలి**

**పేద ప్రజల ఇళ్లల్లో గ్యాస్ తెచ్చింది తెలుగుదేశం పార్టీ...రోడ్డునిర్మాణ పనులను అట్టహాసంగా ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరు నవంబర్ 05 సూర్య న్యూస్** గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్క గుంత కూడా పూడ్చిన దాఖలు లేవని, గుంతల లేని ఆంధ్రప్రదేశ్ గా నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మినూరు పట్టణంలోని వివిధ రహదారి నిర్మాణ రోడ్డు పనులను ఎమ్మెల్యే అటహాసంగా ప్రారంభించారు. శివ సర్కిల్ నుండి ఎద్దుల మార్కెట్ మీదుగా కర్నూల్ బైపాస్ రోడ్డు వరకు ర్యాలీగా వచ్చి రోడ్డుపన్నులను జేసీబీ ద్వారా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2014 తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేసిన రోడే 2024 తాను ఎమ్మెల్యేగా ఈరోజు రోడ్ల పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా సీఎం చంద్రబాబు నాయుడు గుంతల రోడ్లో నిర్మాణానికి 200 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఎమ్మిగనూరు నుంచి కర్నూల్ బళ్లారి నేషనల్ హైవే ఏర్పాటుకు తొలి




అడుగు పడిందని తెలిపారు. వైసీపీ విష ప్రచారాలు చేస్తుందని, 151 నుంచి 11కు ప్రజలు దించారని, ప్రస్తుతం వైసీపీ క్రికెట్ టీం ఉందని రానున్న రోజుల్లో షటిల్ టీం అవుతుందని విమర్శించారు. వైసీపీ విష ప్రచారాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని, ఇందులో భాగంగానే దీపావ ళికి దీపం పథకాన్ని ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించి నట్లు తెలిపారు. త్వరలోనే ఎమ్మిగనూరులో మాజీ ముఖ్య మంత్రి ఎన్టీఆర్, మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి ల విగ్రహాలను ఏర్పాటుకు కృషిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో డ్రామాల ఆర్టిస్టులు వారి పని అయిపోయిందన్నారు. టిడిపి సభ్యత నమోదు కార్యక్రమాన్ని వేగాంతం చేయాలని పిలుపునిచ్చారు.


## రైతులకు అండగా....
# కూటమి ప్రభుత్వం ఉంటుంది

**వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు**

**అమలాపురం ఎన్డీయే కూటమి సమావేశంలో పాల్గొన్న మంత్రి సుభాష్ ఎంపీ హరీష్ మాధుర్**

**ఆత్రేయపురం నవంబర్ 05 సూర్య న్యూస్:** అధికంగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న మన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇంచార్జ్ మంత్రిగా రావడం అదృష్టకరం అని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యా నందరావు అన్నారు. మంగళ వారం అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలో ఇంచార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా ఎన్డీయే సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొత్తపేట నియోజకవర్గం పలు సమస్యలపై రైతులు ఎదుర్కొం టున్న ఇబ్బందులపై మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ రైతులకు అన్ని విధాల ఓటమి ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. పేద ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తుందన్నారు. జిల్లాలో కూటమి పార్టీల మధ్య చిన్నచిన్న విభేదాలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు పెద్దలంతా కలిసి కృషి చేయాలని సూచించారు. కూటమి పట్టభద్రుల ఎంఎల్సీ అభ్యర్థిగా ప్రకటించిన పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి కృషి చేయాలని అందుకోసం ముందుగా పట్టభద్రులు ఓటు నమోదు చేయించాలని కేవలం రెండు రోజులు మాత్రమే గడువు ఉందని అన్నారు. నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యలను మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి సత్యానందరావు తీసుకెళ్లారు. సెంట్రల్ డెల్టా నీరు అందించే కొత్తపేట నియోజకవర్గంలోని లొల్ల లాకుల ఆధునీకరణకు తనవంతు కృషి చేస్తానని అచ్చెంనాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గంటి హరీష్ మధూర్, ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు,దాట్ల బుచ్చిబాబు,గిడ్డి సత్యనారాయణ, అయితాబత్తుల ఆనందరావు,దేవ వరప్రసాద్,పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, పట్టభద్రుల ఎంఎల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్,జనసేన ఇంచార్జ్ లు బండారు శ్రీనివాస్, వేగుళ్ల లీలా కృష్ణ,కూటమి ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## బురదజల్లే ప్రయత్నాలు మానుకో చెవిరెడ్డి

**మైనర్ బాలిక సంఘటన జరగని సంఘటనను జరిగినట్లు దుష్ప్రచారం మానుకో**

**అపరిచితుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై ఘాటు వాక్యాలు**

**బాధ్యత కుటుంబానికిఅండగా ఉంటాం : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్త నాని**

**చిన్న గొట్టిగల్లు నవంబర్ 05 సూర్య న్యూస్** బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని మైనర్ బాలిక సంఘటన జరగని సంఘటనను జరిగినట్లు దుష్ప్రచారం మానుకోవాలని అపరిచితుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిఘాటు వాక్యాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎర్ర వారి పాలెం మండలం ఎల్లమంద బాలిక ఘటనపై బాలిక హై స్కూల్ నుంచి వస్తుంటే ఇద్దరు యువకులు ప్రేమించాలని అడ్డగించారని గొడవకు దిగారని ఆ బాలికకు గాయాలు అయ్యాయని బాలిక తల్లిదండ్రులు మీడియా ముందర తెలిపారు. అంతేకాకుండా కొన్ని ఛానల్ పత్రికలు హత్యాచారం జరగకపోయినా జరిగినట్లు ప్రచారం చేసిన మా పరువు తీయద్దని కుటుంబ సభ్యులు మీడియా ముందర తెలిపారు. అంతేకాకుండా సీఎం నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకున్నారు. అంతేకాకుండా బాధ్యత కుటుంబానికి అండగా ఉంటామని పులివర్తనాన్ని తెలిపారు. అంతేకాకుండా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అపరిచితుడని చెవిరెడ్డి పై ఘాటు వాక్యాలు చేశారు. అంతేకాకుండా నీ రాజకీయ లబ్ధ కోసం బడుగు బలహీన వర్గాలను బలి చేయొద్దని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్త నాని తెలిపారు.



## సివిల్స్ ఉచిత శిక్షణకు....
# 25 మంది అభ్యర్థుల ఎంపిక

**ప్రొద్దుటూరు నవంబర్ 05 సూర్య న్యూస్** స్థానిక కొర్రపాడు రోడ్డులోని కామిశెట్టి సుబ్బారావు చెన్నమ్మ డిగ్రీ కళాశాలలో ఆదివారం జరిగిన సివిల్స్ ఉచిత శిక్షణ అర్హత పరీక్షకు రాత మరియు మౌఖిక పరీక్ష ద్వారా 25 మంది ఎంపికైనట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి తెలిపారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ మరియు డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపికైన వారు హైదరాబాద్ అశోక్ నగర్ లో గల డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీలో ఉచిత శిక్షణ తీసుకుంటారని వివరించారు. అలాగే గ్రూప్ వన్, గ్రూప్ టూ పరీక్షల ప్రిలిమినరీకి ఎంపికైన పురుషులకు కూడా అర్హత పరీక్ష పెట్టి ఉచితంగా శిక్షణ అందజేస్తాము. ఆసక్తి కలిగినటువంటి వారు 9949332920 నెంబర్ను సంప్రదించ వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తుడా నిధులతో కోట్లు కొల్లగొట్టిన కుబేరులు..!

**నిరుపయోగంగా మారిన ఆర్వో ప్లాంట్ లు..?...ఆటకెక్కిన ఆట స్థలాలల్లో లక్షల రూపాయల గోల్ మాల్లు..**

**స్మశాన వాటికలల్లో భారీగా అవకతవకలు..!...సూర్య వెలుగు లో ఒక్కొక్కటిగా వెలుగొందుతున్న వైనం ...ఈ నిజాలు నెగ్గు తేలేనా..?**

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 05 సూర్య న్యూస్** తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న చిన్నగొట్టిగల్లు మండలాన్ని అభివృద్ధి పనులు పేరుతో అక్రమార్కులు కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని కొల్లగొట్టిన వైనం చిన్న గొట్టిగల్లు పంచాయతీలో ఒక్కొక్కటిగా వెలుగోందుతున్నది. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరును అందించాలని సదుద్దేశంతో లక్షల రూపాయలను వెచ్చించి భారీగా ఖర్చు చేసి నిర్మించిన ఆర్వో ప్లాంట్లు పరిస్థితి నేడు దయనీయంగా మారాయి. ఆర్వో ప్లాంట్కు కావాల్సిన సౌకర్యాలు బోర్లు,మోటారు, విద్యుత్ కనెక్షన్లు, పైపులైన్లు వగైరా వంటి వస్తు సామాగ్రికి బిల్లులు రూపంలో మాత్రం లక్షల రూపాయలల్లో డ్రా చేస్తారు. కానీ ఆర్ఓ ప్లాంట్ ద్వారా అందాల్సిన తాగునీరు మాత్రం ప్రజలకు ఇప్పటికీ అందడం లేదంటే గండి పడిన నిధుల పరిస్థితి ఏ మేరకు ఉంటుందో నిరుపయోగంగా మారిన ఆర్వో ప్లాంట్లను చూస్తేనే అర్థమవుతుంది. ఆర్వో ప్లాంట్లకు ప్రస్తుతం ఉన్న కనెక్షన్లు, పాత స్థానంలో వాడుకుంటున్నవేనని ఐతే వీటి విచారణలో ఏ మేరకు అవినీతి అక్రమాలు జరిగాయో నిగ్గు తేల్చాలని గ్రామస్తుల కోరుతుండడం కోసం మెరుపు.







**మచ్చుకైనా కానరాని ఆట స్థలాలు – తుడా పరిధిలో** కేటాయించిన ఆట స్థలాలు పిల్లలకు ఆటవిడుపుగాను పెద్దలకు మంచి వాతావరణాన్ని కల్పించాలని కేటాయించిన ఆట స్థలము పేరుకు మాత్రమే గాని ఉపయోగం మాత్రం శున్యం ఐతే ఈ ఆట స్థలాలు కంటి చూపు మేరు కూడా కనపడవు. అయితే వాటి కోసం చేసిన ఖర్చు మాత్రం లక్షల రూపాయలల్లో ఉన్నాయి. అయితే ఈ సొమ్ము ఏ దారి మళ్లిందో విచారణలో మాత్రం తేలాల్సిందేనని గ్రామస్తుల కోరుతుండడం విశేషం.



**స్మశాన స్థలాల మౌలిక వసతుల్లో కూడా భారీగా అవకతకలే :** అసలే స్మశాన స్థలం, కావలసిన సౌకర్యాలు అంతంత మాత్రమే ,అయితే వాటిని పునరుద్ధరించాలంటూ మెరుగైన వసతులు కల్పించేలా డ్రిల్లింగ్ బోర్ పంపులు హ్యాండ్ పంపు వంటి వసతులతో సౌకర్యాలు కల్పిస్తున్నట్లు లక్షల రూపాయలు ప్రభుత్వ సొమ్మును అక్రమ మార్గం గుండా దారి మళ్లించడం అమైనటీస్ అధికారులకే ఎరుక. ఇలా ఒకటి కాదు రెండు కాదు డ్రైనేజీ కాలువలు ద్వారాను,గ్రావెల్ మట్టి రోడ్ల ద్వారాను, కాలం చెల్లిన పనులకు లెక్కకు మించి బిల్లులు కాజేయడం అక్షర సూర్యని వెలుగులో ఒక్కొక్కటిగా బట్టబయలు కాబోతున్నాయి. నివ్వరబోయే ఈ నిజాలు విచారణలో నిగ్గు తేలేనా లేదా అనేది వేచి చూడాల్సిందే మరి.ప్రభుత్వ సొమ్మును అక్రమంగా కాజేసిన అక్రమార్కులు పై చర్యలు తీసుకొనేలా సొమ్ము రికవరికి ఆదేశాలు జారీ చేయాలని పలువురు కోరుతున్నారు.

## అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోండి

**తాసిల్దారికి వింత పత్రం సమర్పించిన బిఎస్పి నాయకులు**

**పామిడి నవంబర్ 05 సూర్య న్యూస్** పామిడి తాసిల్దార్ కార్యాలయం నందు బిఎస్పి నాయకులు మంగళవారం పామిడి పట్టణంలో మండలంలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు అనంతరం బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ పామిడి పట్టణంలో కొంతమంది అవినీతి నాయకులు రాజ్యాంగ వ్యవహరించి ఏమాత్రం అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు వీరి అభివృద్ధి సామ్రాజ్యానికి కొంతమంది అధికారులు పూజ చేయిస్తున్నారు అలాంటి వారికి చర్యలు తీసుకోవాలన్నారు రాబోయే రోజుల్లో కూడా బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో విడుదల వారీగా సమస్యలు తెలియజేయడానికి ఆందోళనలు చేపట్టడం ఖాయమని తెలియజేశారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామిడి మండల బీఎస్పీ అధ్యక్షుడు బెస్త నారాయణమూర్తి, గద్దల నాగభూషణ తూర్పుంటి ఓబులేసు, విజయ్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## పీఆర్టీయూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి
# పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలిపించండి

**పీఆర్టీయూ మండల అధ్యక్షులు మోహన్ నాయక్**

**మహబూబాబాద్ నవంబర్ 05 సూర్య న్యూస్:** ఉపాధ్యాయుల సమస్య లు 90 శాతం పరిష్కరించిన సంఘం తమదేనని పెండింగ్లో ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్ ను సాధించితీరుతామని, ఉపా ధ్యాయ, ఉద్యోగ, అధ్యాప కరంగ సమస్యలను పరిష్కరిం చే ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో ఓట్లగుతున్నామని పిఆర్టియు మండల అధ్యక్షులు మోహన్ అన్నారు. గత ప్రభుత్వంలో విద్యా, ఉద్యోగ రంగాలకై 30 శాతం పిఆర్సీ కోసం కోట్లాడి సాధించుకున్నామని,సవాల్ చేసి పండిట్, పిఈటీ పోస్టులకు పదోన్న తులు కలిపించామన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ ఎంఈఓ,జెఎల్,డైట్ లెక్చరర్,డిప్యూటీ ఈవో సర్వీసులను వచ్చే వేసవి సెలవుల్లో జీఓ ఇప్పిస్తామన్నారు. సర్వశిక్షా అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వచ్చే ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేయిస్తామన్నారు. ఈ ప్రభుత్వంలోనె పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రాజకీయ పక్షాల అభ్యర్థి కాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులు గొంతుకగా పనిచేసే అభ్యర్థిని శ్రీ పాల్ రెడ్డి ని ఎన్నుకోవాలని వారు కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు నేటితో ముగుస్తున్నదున పెద్దఎత్తున ఓటర్ల నమోదు కోసం తమ సంఘం చురుకుగా పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి.నీలం శ్రీనివాస్,రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు.మరుపాక రమేష్..వై.గాయత్రి.జిల్లా ఉపాధ్యక్షులు. వేంకటేశ్వర్లు,సుధాకర్.ఎలక్షన్ కో ఆర్డినేటర్ రామారావు పాల్గొన్నారు.





## వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు

**వాహనదారులు పెండింగుల్లో ఉన్న చలానాలను కట్టాలి:ఎస్ఐ.రాజేష్**

**బూర్గంపాడు నవంబర్05 సూర్య న్యూస్:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ,పాల్వంచ సీఐ వినయ్ కుమార్ సారథ్యంలో బూర్గంపాడు సిఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి మంగళవారం సారపాకలో సెంటర్ లో వాహన తనికీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ వాహనాలకు పెండింగ్లో ఉన్న చలానాలు కట్టాలని అదేవిధంగా మందు తాగి డ్రైవ్ చేయొద్దని ఒకవేళ మందు తాగి డ్రైవింగ్ చేస్తే జరగరానిది, ఏదైనా జరిగితే, మీ కుటుంబ సభ్యులకు దిక్కెవురని, ఆలోచించి వాహనాలు నడపాలని, యువత వాహనాలు రాస్ డ్రైవింగ్ చేయవద్దు అని అన్నారు. వాహన దారులు కంపల్సరీ హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, యువత మద్యానికి, బానిసలు కావద్దని మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా మంచిగా చదువుకొని ఉద్యోగం చేసి మీ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని ఆయన యువతకు సందేశం ఇచ్చారు. అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే వచ్చి రాని డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం హెడ్ పోస్ట్ ఆఫీస్ లో పెన్షన్ దారులకు
# డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు జారీ

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 05 సూర్య న్యూస్** కొత్తగూడెం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు జారీ చేసేందుకు తపాలాశాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహిస్తున్నట్లు కొత్తగూ డెం హెడ్ పోస్ట్ మాస్టర్ ఆర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఏటా పెన్షన్ దారులు ప్రభుత్వానికి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉంటుం దని, రూ.70/–నామ మాత్రపు ఫీజుతో పోస్టాఫీసుల్లో సర్టిఫికెట్లు పొందే అవకాశ ముందని తెలిపారు. సర్టిఫికెట్ల జారీకి ప్రత్యేక క్యాంపులను కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 8న కొత్తగూడెం హెడ్ పోస్టాఫీస్ లో క్యాంపు ఉంటుందని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పెన్షన్ దారులు ఈపీ –95 పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలరని ఆయన కోరారు.



# బదిలీ పై వెళ్లిన ఎమ్ఇఓ కు ఘన సన్మానం- ఉపాద్యాయ సంఘ నేతలు

**మహబూబాబాద్ నవంబర్ 05 సూర్య న్యూస్:** బయ్యారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల బయ్యారం మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాశాఖ అధికారి పి.దేవేంద్ర చారి అధ్యక్షతన మంగళవారం బయ్యారం మండలంలో ఎంఈఓ గా సుదీర్ఘకాలం పాటు పనిచేసి, బదిలీపై ఖమ్మం జిల్లాకు వెళ్లిన భూక్య పూల్ చంద్ కు టీఎస్ టిటిఎఫ్, యుటిఎఫ్, పిఆర్టియు, టిపిటిఎఫ్, టిటిఎఫ్,ఏ టిఎఫ్,టిఎస్ సిపిఈయు సంఘాల మండల జిల్లా నాయకులు,మండల కాంప్లెక్స్ హెచ్.ఎమ్ లు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ఎం ఆర్ సి బృందం ఘనంగా పూల్చంద్ ను పూలదండలతో, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు మాట్లాడుతూ మండలంలో మహబూబాబాద్ జిల్లాలోని ఎనిమిది మండలాలలో సుదీర్ఘకాలం పాటు మండల విద్యాశాఖ అధికారిగా సేవలందించారు. విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు కూడా ఆదర్శప్రాయంతో విద్యాభివృద్ధిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు బద్రు నాయక్, బాలునాయక్ ,రూప్లా నాయక్, లింగ్యా నాయక్ ,రాంజీ నాయక్ ,కిషన్ నాయక్ మోహన్ నాయక్ ,రవీందర్ నాయక్ , వెంకన్న,ఉప్పలయ్య గారు గాయత్రి , గీతపల్లి కృష్ణ ,కల్తీ భాస్కర్, భవసింగ్ నాయక్ పాఠశాల, ప్రధానోపాధ్యాయులు లింగరాజు,లక్ష్మణ్ నాయక్ కోటయ్య,శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం,ఎం ఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### తమ జీతాలు చెల్లించాలని...

## వినతిపత్రం అందజేత – 104 ఉద్యోగులు

**రాయదుర్గం నవంబర్ 05 సూర్య న్యూస్** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 104 సిబ్బంది పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ఎం రాజేంద్ర ప్రసాద్ కు వినతిపత్రం అందచేశారు.



మంగళవారం రాయదుర్గం మం డలంలోని ఆవులదట్ల పి హెచ్ సి ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వ్వలేదు అని కుటుం బాలను పోషించడం మా వల్ల కావట్లేదు అంటూ వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా 50 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలి అని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్లను మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేస్తున్నారు అని అన్నారు. పి. యఫ్ తిరిగి చెల్లించాలి అని 74 మంది సీనియర్లు డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని డి.యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్లకు కాంట్రాక్టు లో పెట్టాలి అని ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి అని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో 104 డ్రైవర్లు ఎన్ రాఘవేంద్ర. డి ఈ వో జి రామక్రిష్ణ. పాల్గొన్నారు.

### గుత్తి కోయలకు నిత్యవసర సరుకులు

## పంపిణీ చేసిన పోలీసులు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 05 సూర్య న్యూస్** కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలం లో మంగళవారం రోజు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, చుంచుపల్లి





సర్కిల్ సీఐ రాయల వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవి పల్లి ఎస్ఐ రమణారెడ్డి లు తెల్లవారుజామున గుత్తి కోయ గ్రామాలైన గంగమ్మ తల్లి గుంపు, క్రాంతి నగర్ కాలనీ, భాష గుంపు, మధ్య గుంపు,లో పర్యటించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని అలాంటివారు ఎవరైనా వస్తే పోలీసులకు తెలియజేయాలి అన్నారు. అనంతరం గట్టు మల్ల గ్రామంలోని రైతు వేదికలో 200 కుటుంబాలకు 800 కిలోల బియ్యం 300 కిలోల పప్పు మరియు ఇతర నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.

### చౌడేశ్వరి దేవి ఆలయ ధర్మకర్త-

## గట్టు శ్రీరాములు మృతి

**రాయదుర్గం నవంబర్ 05 సూర్య న్యూస్** శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ధర్మకర్త గట్టు శ్రీరాములు (82) మృతి చెందారు. బెంగళూరులోని తన మూడవ కుమారుడు సురేష్



వద్ద ఉన్న గట్టు శ్రీరాములు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రెండవ కుమారుడు శ్రీనివాసులు తెలిపారు. ఉపాధ్యాయులుగా పనిచేసి , పదవి విరమణ అనంతరం మంగళవారం రాయదుర్గం పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి సేవలో తన సేవలను కొనసాగించిన గట్టు శ్రీరాములు ఆలయ ధర్మకర్తగా మరియు తొగట వీర క్షత్రియ కులస్తుల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ఆలయ అభివృద్ధితోపాటు ఆలయానికి మరియు భక్తుల సౌకర్యం స్థలం కొనుగోలు విషయంలో తన శక్తివంచన లేకుండా కృషి చేశారు. గట్టు శ్రీరాములు మృతి పట్ల ఆలయ కమిటీ అధ్యక్షులు సిరుమాలు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు మద్దిలేటి ప్రభాకర, కార్యదర్శి పురిడి హనుమంతు, కోశాధికారులు మద్దిలేటి సత్యనారాయణ, గుద్దిటి లోకేష్ , కమిటీ సభ్యులు రంగం రాజు, శివప్ప తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ధర్మకర్త అయిన గట్టు శ్రీరాములు మృతి తమను తీవ్రంగా కలిసి వేసిందని, సంఘానికి పెద్ద లోటు ఏర్పడిందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. బుధవారం రాయదుర్గంలో జరిగే అంత్యక్రియలకు తొగటవీర క్షత్రియ సంఘం సభ్యులందరూ కూడా హాజరుకావాలని కోరారు.

### ఆరవ రోజు నామా ఎరుకలయ్య స్వామి

## ఆరాధనోత్సవాలు

**ప్రొద్దుటూరు నవంబర్ 05 సూర్య న్యూస్** స్థానిక పట్టణం గీతాశ్రమం వీధిలో వున్న ఎరుకలయ్య ఆశ్రమం నందు జరుగుతున్న నామా ఏకరసానందగిరి స్వామి,



కమాలక్షుమ్మ ఆరాధనా ఉత్సవాలలో భాగంగా 6వ రోజు మంగళవారం ఎరుకలయ్య స్వామి, కమాలక్షుమ్మ మూలవిరాట్టులకు నిత్య పూజలు, గీతా పారాయణం, అర్చన, కుంకుమార్చన, ప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం తాళాల హరిభజన, మహిళలతో కోలాటం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ రామచంద్రాచార్యులు, సిబ్బంది విజయ్, శారదా జూనియర్ కాలేజి కరస్పాండెంట్ సురేష్ బాబు రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

## శివ పుత్రుడు మణికంఠుడికి వైభవంగా అయ్యప్ప పడిపూజ







**ఆత్రేయపురం నవంబర్05 సూర్య న్యూస్:**

ఆలమూరు మండలం చొప్పెల్ల రైస్ మిల్లు ఆవరణలో శివుడి కుమారుడు అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం వైభవంగా జరిగింది.ఆ గ్రామానికి చెందిన మురకొండ వెంకటేశ్వరరావు 18 వ సారి అయ్యప్ప మాల ధరించి శబరిమలై యాత్ర చేపడుతున్న సందర్భంగా ఈ పడిపూజను ఏర్పాటు చేశారు. కడియం మండలం తాడాల వీర వెంకటరావు గురుస్వామి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా రేపల్లె కు చెందిన శంకర గురుస్వామి ఈ పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు. అద్భుతంగా పద్దెనిమిది మెట్లు వేదికను తీర్చిదిద్దారు. ఆద్యంతం ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ పడిపూజ జరిగింది. కొత్తూరు సతీష్ శర్మ మంత్రోత్సవాలు మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఈ పడిపూజ ను కన్నుల పండువగా జరిపించారు. శంకర్ గురుస్వామి అద్భుతమైన ప్రసంగాలు, ఉర్రూతలూగించే భక్తి గేయాలతో భక్తులను విశేషంగా అలరించారు. ఈ ప్రాంతంలో మండల దీక్షలకు సంబంధించి తొలిసారిగా ఈ పడిపూజ జరగడంతో ఆలమూరు మండలం తో పాటు కడియం, మండపేట పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు తరలి వచ్చారు.వీరందరి సమక్షంలో వెంకటేశ్వరరావు గురు స్వామి భాద్యతలు స్వీకరించారు. అయ్యప్ప మాల ధరించిన రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ ఈ పడిపూజకు విచ్చేసి పూజలు నిర్వహించారు.

## ఏ స్వార్థం ఆశించి ఉద్యమం చేస్తున్నావు

### తీన్మార్ మల్లన్న

నీ రాజకీయ భవిష్యత్తు కోసం బీసీలను అడ్డుపెట్టుకుంటున్నావా..?

నీ స్థాయి ఏంటో మర్చిపోయి సీఎంని,మంత్రులను తిడుతున్నావ్..?

నీకు ఏం అర్హత ఉందని మా ఎమ్మెల్యేని విమర్శిస్తావు

ఆనాడు బత్తుల లక్ష్మారెడ్డికి టికెట్టు ఇవ్వండి అని చెప్పింది మీరు కాదా..?

అసలు నీకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తాం

కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి బాలు

**మిర్యాలగూడ టౌన్ నవంబర్05 సూర్య న్యూస్:** మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బిసి కార్యకర్తల మౌన ప్రదర్శన నిర్వహించారు.ఎమ్మెల్సీ తీన్మార్




మల్లన్న వ్యాఖ్యలను ఖండిస్తూ నోటికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఆదివారం జరిగిన బీసీ గర్జన సభలో తీన్మార్ మల్లన్న %ఎ% సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై తక్షణమే పార్టీ అధిష్టానం స్పందించి మల్లన్న పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి బాలు మాట్లాడుతూ అధికార మదమెక్కి మాట్లాడుతున్నావు తీన్మార్ మల్లన్న ఆనాడు ఇదే కాంగ్రెస్ ప్రభుత్వంలో నుండి ఎమ్మెల్సీగా గెలిచిన నువ్వు తిరిగి ఇదే కాంగ్రెస్ పార్టీలోనే నాయకులను విమర్శించే అర్హత నీకు లేదు అంటూ ప్రశ్నించారు.ఆరోజు నువ్వు ఎమ్మెల్సీగా గెలవడానికి ఇదే నాయకులు నీ కోసం కష్టపడిన వారు కాదా..అయినా ఆనాడు గుర్తుకురాని బీసీ నాయకులు ఈనాడు ఎలా నీకు గుర్తొచ్చారు.అసలు నీసొంత రాజకీయ ప్రయోజనాల కోసం నువ్వు ఎలాంటి డ్రామాలు అయిన ఆడతావు అన్నారు. నీ స్వార్థపూరిత రాజకీయాల కోసం మమ్మల్ని వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నావు అంటూ హెద్దేవా చేశారు.నీ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవడానికి బీసీ ప్రజలు ఎవరూ లేరు.ఇకనైనా ఈ డ్రామాలు మానుకొని సక్రమంగా నీకు ఇచ్చిన పదవిని కాపాడుకోవాలని లేకుంటే నీ పదవికి రాజీనామా చేయి అంటూ హెచ్చరించారు.

### ప్రొద్దుటరులో సందడి చేసిన

## కిరణ్ అబ్బవరం

**ప్రొద్దుటూరు నవంబర్ 05 సూర్య న్యూస్** 'క' సినిమా హీరో కిరణ్ అబ్బవరం మంగళవారం ప్రొద్దుటూరులో సందడిచేశారు. ఆయన హీరోగా నటించిన 'క'సినిమా



విజయోత్సవం సందర్భం గా సుధ థియేటర్ కు విచ్చేశారు. అభిమానుల తో కలిసి సినిమాను కాసేపు తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఇదే థియేటర్లో తాను ఊసరవెల్లి సినిమా చూశానని, ఈ థియేట ర్లోనే తన సినిమా 'క' సినిమా రిలీజ్ కావడం తనకు సంతోషంగా ఉందన్నారు. ప్రొద్దుటూరు అంటే దసరా పండుగ గుర్తుకు వస్తుందని తాను దసరా వేడుకల్లో పాల్గొనేవాడినని ప్రొద్దుటూరుతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తన సినిమాను విజయవంతం చేసినందుకు ప్రేక్షకులకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సుజిత్, సందీప్, కిరణ్ అభిమానుల సంఘం అధ్యక్షుడు సురేష్, థియేటర్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

### పెంచికలపల్లిలో ప్రారంభమైన

## తితిదే ధార్మిక కార్యక్రమాలు

### భారతీయ కాలమానం ప్రకారం ప్రతి మాసానికి ఒక విశిష్టమైన స్థానం ఉన్నది

**పాములపాడు నవంబర్ 05సూర్య న్యూస్** భారతీయ కాలమానం ప్రకారం ప్రతి మాసానికి ఒక విశిష్టమైన స్థానం ఉన్నదని, అందుకే ఆయా మాసాలలో ఆయా నియమాలు, వ్రతాలు,




వివిధ రకాల ఆచారాలు ఉన్నాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, పాములపాడు మండలం, పెంచికలపల్లి గ్రామంలో వెలసిన శివాలయం నందు నాలుగు రోజుల ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. వనభోజనాలు సామాజిక అస్పృశ్యతను తొలగించి సామాజిక సమరసతను కలిగిస్తాయని అన్నారు. మన భారతీయ ఆచారవ్యవహారాలలో ప్రతి ఆచారం వెనుక శాస్త్రీయ విజ్ఞానం ఉన్నదని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు ధార్మిక ప్రవచకులు ఆమంచి వేంకటేశ్వర శర్మ మాట్లాడుతూ సమాజంలో ధార్మిక నిష్ఠ ఏర్పడినప్పుడే ఆత్మశక్తి పెరుగుతుందని అన్నారు. అందుకు శ్రీమద్రామాయణం లోని వివిధ సంఘటనలను సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు బి. నాగలింగమయ్య, అర్చకులు ఎస్. మౌళాలి గౌడ్, కె.నారాయణ గౌడ్, యం నారాయణ, జి. నాగలింగమయ్య గౌడ్, యం. రాజేశ్వరరావు, యం. నాగరాజుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి

## ప్రథమ ప్రాధాన్యం : ప్రత్తిపాటి పుల్లారావు

యడ్లపాడు మండలంలో రూ.22 లక్షలతో రోడ్ల నిర్మాణానికి శంఖు స్థాపన

ప్రత్తిపాటికి ఘన స్వాగతం పలికిన గుత్తావారిపాలెం, కారుచోల గ్రామస్తులు

**చిలకలూరిపేట నవంబర్ 05సూర్య న్యూస్** నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా ఇది మంచి ప్రభుత్వమంటూ ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని, గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల



నిర్మాణానికి ప్రథమ ప్రాధా న్యమిస్తున్నామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఈ సందర్భంగా తెలిపారు. యడ్ల పాడు మండలంలోని గుత్తావారిపాలెం, కారుచోల గ్రామాల్లో రూ.22 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి మంగళ వారం శంఖు స్థాపన చేశారు. తొలుత ఆయా గ్రామాల్లోకి వచ్చిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్రంలో గుంతలులేని రోడ్లను ప్రజలకు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.4500 కోట్లతో రోడ్లను, మౌలిక వసతులను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలను తీర్చుదిద్దుతున్నామని తెలియజేసారు.ఈ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని చెప్పారు. ప్రస్తుతం గ్రామాల్లో రోడ్లను చూస్తుంటే అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కు వెళ్లినట్లు కనిపిస్తోందని, దీనికి గత వైసీపీ అసమర్థ పరిపాలనే కారణమని మండిపడ్డారు. కారుచోల, గుత్తావారిపాలెం గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఆర్ అండ్ బీ అధికారులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో నగరాన్ని అభివృద్ధి పథంలోకి నడుపుతాం

### కౌన్సిల్ సమావేశంలో గౌరవ మేయర్ స్రవంతిజయవర్ధన్

**నెల్లూరు నవంబర్ 05 సూర్య న్యూస్** జిల్లాకు చెందిన అందరు ప్రజా ప్రతినిధుల సహకారంతో, నెల్లూరు నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారుల పర్యవేక్షణలో నగరాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తామని కార్పొరేషన్ గౌరవ మేయర్ పొట్లూరి స్రవంతి పేర్కొన్నారు. నగర పాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. మేయర్ స్రవంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నగర పాలక సంస్థ అన్ని డివిజనుల కౌన్సిల్ సభ్యుల సమక్షంలో ప్రవేశపెట్టిన 73 తీర్మానాలను అజెండాగా ప్రకటించగా, 64 తీర్మానాలను కౌన్సిల్ ఆమోదించారు.అజెండాలో 4 తీర్మానాలను తదుపరి కౌన్సిల్ సమావేశానికి వాయిదా వేయగా, 5 తీర్మానాలను రివైజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణ పనులు ప్రణాళికాబద్ధంగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. కార్పొరేషన్ కమిషనర్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో పాటు నగర ప్రజలందరి సహకారంతో నెల్లూరు నగర పాలక సంస్థ ఉన్నతి సాధించేలా






సమన్వయంగా కృషి చేస్తామని మేయర్ ఆకాంక్షించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు తమ డివిజన్ల పరిధిలో ప్రస్తావించిన పారిశుధ్య నిర్వహణ, డ్రైను కాలువల పూడికతీత, దోమల నిర్మూలన, కుక్కలు, పందులు, పశువుల నియంత్రణతో పాటు స్థానిక సమస్యలను, వివిధ అంశాలను పరిష్కరించేందుకు కార్పొరేషన్ అధికారులు పూర్తి స్థాయిలో కృషి చేయాలని మేయర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ చంద్ర శేఖర్ రెడ్డి, నగర పాలక సంస్థ అన్ని డివిజనుల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ సూర్యతేజ, నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్

**కాకినాడ / తిరుపతి నవంబర్ 05సూర్య న్యూస్** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా బుధవారం ప్రమాణస్వీకారం చేయబోతున్న బి ఆర్ నాయుడును తిరుమలలో



మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన టీటీడీ పాలక మండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం టిటిడి పాలకమండలి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న బిఆర్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశామని అదేవిధంగా 8వ తేదీన టిటిడి పాలక మండల సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి ఆయనతోపాటు తిరుమల పవిత్రతకు తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామని నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష్ నెహ్రూ, భూపాలపట్నం ప్రసాద్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి పిపి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### తమ జీతాలు చెల్లించాలని

## వినతిపత్రం అందజేత – 104 ఉద్యోగులు

**రాయదుర్గం నవంబర్ 05 సూర్య న్యూస్** : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 104 సిబ్బంది పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ఎం రాజేంద్ర ప్రసాద్ కు వినతిపత్రం అందచేశారు.



మంగళవారం రాయదుర్గం మండలంలోని ఆవులదట్ల పి హెచ్ సి ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వలేదు అని కుటుంబాలను పోషించడం మా వల్ల కావట్లేదు అంటూ వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా 50 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలి అని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్లను మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేస్తున్నారు అని అన్నారు. పి. యఫ్ తిరిగి చెల్లించాలి అని 74 మంది సీనియర్లు డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని డి.యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్లకు కాంట్రాక్టు లో పెట్టాలి అని ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి అని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో 104 డ్రైవర్లు ఎన్ రాఘవేంద్ర. డి ఈ వో జి రామక్రిష్ణ. పాల్గొన్నారు.

### రావికుంట చెరువులో గంబూసియా

## చేపలు వదిలిన అధికారులు

**గోరంట్ల నవంబర్ 05 సూర్య న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు ఇటీవల వర్షాలు ఎక్కువగా పడి నీరు నిల్వ ఉండి దోమలు ఎక్కువగా



వృద్ధి చెంది డెంగీ వ్యాధులు ప్రభలే అవకాశం ఉండడం వలన దోమలు వృద్ధి చెందకుండా వాటి గుడ్లను, లార్వాలను తినే గంబు సియా చేపలను గోరంట్ల పట్టణం లోని రావికుంట చెరువు మరియు కొండాపురం ఆరోగ్య కేంద్ర పరిధిలోని రెడ్డిచెరువు కట్ట చెరువులలో సుమారుగా 10000 చేప పిల్లలను పంచాయితీ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కలసి వదిలారు,ఈ కార్యక్రమంలో గోరంట్ల పంచాయతీ కార్యదర్శి సంజయ్ కుమార్ , హిందూపూర్ మలేరియా సుబ్యూనిట్ అధికారి శివన్న, గంగాధర్ సూపర్ వైజర్ రసూల్,కార్యదర్శి సౌమ్య, ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, జయరాం, శ్రీకాంత్, ఏ ఎన్ ఎం మల్లేశ్వరి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### క్రీడల్లో రాణిస్తున్న సరస్వతి

## హై స్కూల్ విద్యార్థులు

**పెద్దవడుగూరు నవంబర్ 05 సూర్య న్యూస్ :** జిల్లాలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనటువంటి శ్రీ సరస్వతి హై స్కూల్ పాఠశాల విద్యార్థి హేమావతి



హేమావతి పాఠశాల కరస్పాండెంట్ మారుతి అభినందించారు.అలాగే ఈ కార్యక్రమంలో పాఠశాల గ్రామ ఉపాధ్యాయుడు మల్లికార్జున విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది , ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు విద్యార్థిని హేమావతిని అభినందించడం జరిగింది.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు ఉండొద్దు

### జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్ ఐఏఎస్.

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 05 సూర్య న్యూస్** వానకాలం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్ ఐఏఎస్ ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్ ఐఏఎస్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి జిల్లా పౌరసరఫరాల సంస్థ మరియు శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు, వ్యవసాయ, సహకార, డిఆర్డిఏ, తూనికలు కొలతలు రవాణా,మార్కెటింగ్ శాఖ అధికారులు రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్ ఐఏఎస్ మాట్లాడుతూ ఈ వానకాల సీజన్ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో డబ్బులు చెల్లించాలని ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తుందన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలుకు తీసుకుంటున్న చర్యలను కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్ లను, వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు.తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దనిఅధికారులకు సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని అన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని,






ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేసుకోవాలని అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల ను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2,95,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా తో 165 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ,బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం 2320, బి గ్రేడ్ రకం 2300 రూపాయలుగా మద్దతు నిర్ణయించినట్లు చెప్పారు. ఎవరు ఎటువంటి ఒత్తిడికి తెచ్చినా నాణ్యతలేని ధాన్యం కొనుగోలు చేయవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు సూచించారు. ప్రతిరోజు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓ పి ఎం ఎస్ లో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన గ్రైన్ కాలిపర్స్, టార్పాలిన్, తేమయంత్రాలు, వేయింగ్ యంత్రాలు, గన్ని బ్యాగులు తదితర సామాగ్రి అన్ని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు పాటిస్తూ రైతులకు సమాచారం అందించాలన్నారు. క్రాఫ్ట్ బుకింగ్ ప్రకారం సన్న ఓట్లు వేసిన రైతుల వివరాలు అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న ఒడ్లు, దొడ్డ వడ్లకు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్ని సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలన్నారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లో తాలు కట్ చేయడానికి వీలు లేదని నాణ్యతను కొనుగోలు కేంద్రాల వద్దే పరిశీలించి పంపాలని సూచించారు.అనంతరం 2024 వానాకాలం సీజన్ ధాన్యం మద్దతు ధరకు సంబంధించిన గోడపత్రికను జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్ ఐఏఎస్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాధ్ బాబు,జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, జిసిసి అధికారిమరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వినియోగదారుల సమస్యలకు

## పరిష్కారం చూపండి

**ఏపీ సి ఆర్ పి యఫ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ**

**కావలి నవంబర్05 సూర్యన్యూస్** ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నగళ్ళ ఉదయ్ కుమార్ మంగళవారం కావలిలో విలేకరులతో



మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలకు పరిష్కారం చూపాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు వినియోగ దారులకు అందుబాటులో ఉండాలని సూచించారు వినియోగదారులు తమ హక్కులను తెలుసుకోవాలని చెప్పారు మార్కెట్ వ్యవస్థలో మోసాలను అరికట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు కల్తీ ఆహార పదార్థాలు విక్రయించరాదని చట్ట రీత్యా నేరమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు గడువు ముగిసిన ఆహార పదార్థాలు మందులు వాడకూడదని తెలిపారు వినియోగదారులు ప్రతిది క్షుణ్ణంగా పరిశీలించి ఉపయోగించాలని కోరారు చిన్న పిల్లలు తినే కుర్కురే, లేసులు ఆరోగ్యానికి హానికరం అని అన్నారు తయారు తేదీ, గడువు తేదీ తప్పక చూసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు విక్రయదారులు ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు చిన్న పిల్లలు తినుబండారాల విషయంపై రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెంకట మోహన్ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆఫీస్ సిబ్బందితో మాట్లాడినట్లు తెలియజేశారు వారు స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు చెప్పారు అధికారులు ఫోరం సభ్యులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు రాష్ట్ర అధ్యక్షులు కుడారి తిరిపాలు ఆధ్వర్యంలో వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఫోరం సభ్యులు బాధ్యతగా చట్టం ప్రకారం వ్యవహరించాలని సూచించారు వినియోగదారులు.. సమస్యలు.... పరిష్కారం.... భద్రత... కొరకై త్వరలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని ఆయన చెప్పారు త్వరలో జాతీయ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయుటకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు జాతీయ స్థాయిలో వినియోగదారులకు అండగా ఉండాలనే ఆకాంక్షతో రాష్ట్ర అధ్యక్షులు తిరిపాలు ప్రయత్నిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

### కావలి రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ,ఎస్ ఐ లను

## సన్మానించిన సంయుక్త సేవా సంస్థ సభ్యులు

**కావలి నవంబర్ 05 సూర్య న్యూస్** ఇటీవల కావలి రెండో పట్టణం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వి.గిరిబాబు ని,ఇటీవల ఎస్ ఐ లుగా పదోన్నతులు పొందిన






ఎమ్.గోపీచంద్, షేక్.గౌస్ బాషా,సి.ఎమ్.ఎ.కలీం అహ్మద్ లను నేడు సంయుక్త సేవా సంస్థ ద్వారా రెండో పట్టణ పోలీస్ స్టేషన్ నందు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ సభ్యులు బుర్లా.రఘుకుమార్ రెడ్డి, గంధం.ప్రసన్నాంజనేయులు, షేక్ ఖాధర్ బాషా,పి వి శివప్రసాద్ రెడ్డి, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, ఎమ్.చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా సంస్థ సభ్యులు బుర్లా రఘు కుమార్ రెడ్డి మాట్లాడుతూ తన స్టూడెంట్ వి.గిరిబాబు ఇన్స్పెక్టర్‌గా కావలి రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కి రావడం సంతోషంగా ఉందని తెలిపారు.గురువు పట్ల ఇన్స్పెక్టర్ గిరిబాబుకి ఉన్న అభిమానికి చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అలాగే ఎస్ ఐ లుగా పదోన్నతులు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు అందిస్తున్న సేవలను ఇన్స్పెక్టర్ గిరిబాబుకి తెలిపారు.కావలికి వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.షేక్ ఖాధర్ బాషా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ కావలి రెండో పట్టణ ఇన్స్పెక్టర్‌గా వచ్చిన వి గిరిబాబు కి, ఎస్ ఐ లుగా పదోన్నతులు పొందిన ఎమ్ గోపీ చంద్, షేక్.గౌస్ బాషా,సి.ఎమ్.ఎ.కలీం అహ్మద్ లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఉన్నామని తెలిపారు.

### ఓర్వకల్లు పారిశ్రామిక వాడ అభివృద్ధికి...

# ప్రభుత్వం చర్యలు చేపడుతోంది

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా


**కర్నూలు నవంబర్ 05 సూర్య న్యూస్** ఓర్వకల్లు పారిశ్రామిక వాడ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్



పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.మంగళవారం ఓర్వకల్లు తహసిల్దార్ కార్యాలయంలో ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధిపై ఏపీఐఐసీ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..అనంతరం మెగా ఇండస్ట్రియల్ హబ్ కు సంబంధించి ఏపీఐఐసీ భూముల్లో జరుగుతున్న మౌలిక వసతుల పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముచ్చుమర్రి నుంచి ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు నీటిని సరఫరా చేసేందుకు ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.. పనులు 50 శాతం పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఐఐసీ అధికారులను ఆదేశించారు.. పారిశ్రామిక వాడ భూముల్లో జరుగుతున్న ఇంటర్నల్ రోడ్ల పనులను పరిశీలించి, వచ్చే మూడు నెలల లోపు పనులు పూర్తి



కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..జిల్లా అభివృద్ధికి ఓర్వకల్లు పారిశ్రామిక వాడ గ్రోత్ ఇంజన్ గా



ఉపకరిస్తుందని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు..

**తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

ఓర్వకల్లు తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు..కుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన



రికార్డులను పరిశీలించారు... ప్రజలకు ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను గడువు లోపు నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.. కొత్తగా ఓటరు నమోదు కొరకు ఇప్పటివరకు ఏమైనా దరఖాస్తులు వచ్చాయా? అని కలెక్టర్ ఆరా తీశారు..వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, పరిశ్రమల శాఖ ఇన్చార్జ్ జిఎం అరుణ, ఓర్వకల్లు తహసీల్దార్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.